

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

సోమవారం 2 ఫిబ్రవరి 2026 పేజీలు 8


# అందరి చూపు 'నీలగిరి వైపే






## నల్గొండ మేయర్ పీఠంపై ఏ పార్టీ జెండా ఎగురుతుందో..?

### అధికార కాంగ్రెస్ ప్రతిష్టకు.. ప్రతిపక్ష బీఆర్ఎస్ ఉనికికి జరుగుతున్న పోరు..

### డిసిసి, మంత్రి వర్గీయుల మధ్య కుదరని సమన్వయం

### పట్టణ యువత బిజెపి వైపు

### రసవత్తరంగా నలగొండ కార్పొరేషన్‌లో రాజకీయం

**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** తొలిసారిగా నీలగిరిలో జరగబోయే కార్పొరేషన్ మేయర్‌పీఠంపై అధికార కాంగ్రెస్,ప్రతిపక్ష బీఆర్ఎస్ తమదేనంటూ ప్రచారం మొదలుపెట్టారు. నల్గొండ మేయర్ స్థానానికి 48 డివిజన్లలో పెద్ద సంఖ్యలో ఆశావాహులు నామినేషన్లను దాఖలు చేసిన విషయం తెలిసింది. కాంగ్రెస్ పార్టీ ఎలాగైనాతిరిగి మేయర్ స్థానాన్ని దక్కించుకునేందుకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పావులు కదుపుతున్నారు. అయినప్పటికీ డిసిసి వర్గీయులు మాత్రం మంత్రి వర్గీలతో కలిసి రావడం లేదని ప్రచారం కొనసాగుతుంది. మీ అభ్యర్థిగా బుర్రి చైతన్యను ఖరారు చేసినప్పటికీ కాంగ్రెస్ లొ అసమతి సెగలు రగులుతున్నాయి. టికెట్ ఆశించి భంగపడ్డ వారు కూడా రగిలిపోతున్నారు సొంత పార్టీలోనే అసమతి నెలకొంది. దీంతో మంత్రి కోమటిరెడ్డి క్యాంపులో టెన్షన్ నెలకొంది. నల్గొండ మేయర్ పీఠంతో పాటు 18 మున్సిపాలిటీలను గెలిపించుకునేందుకు ఉమ్మడి జిల్లాలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కుమార్ రెడ్డిలు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. మిర్యాలగూడ, హాలియా, నందికొండ, దేవరకొండ, చండూరు, చిట్యాల, సూర్యాపేట, తిరుమలగిరి, కోదాడ, హుజూర్ నగర్, నేరేడుచర్ల, భువనగిరి ,ఆలేర్, మోత్కూర్, యాదగిరిగుట్ట, భూదాన్ పోచంపల్లి, చౌటుప్పల్ మున్సిపాలిటీలను కైవసం చేసుకుని తీరుతామని అధికార పార్టీ భీమా వ్యక్తం చేస్తుంది. నకిరేకల్ మున్సిపాలిటీ పదవీకాలం ముగియకపోవడంతో ఎన్నికలు ప్రస్తుతం జరగడం లేదు. అధికార కాంగ్రెస్ పై ఉన్న వ్యతిరేకత టీఆర్ఎస్ పార్టీకి కలిసొస్తుందని బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు పేర్కొంటున్నారు. యువత పట్టణ ప్రాంతాల్లో బిజెపి వైపు మొగ్గు చూపుతుండడంతో తాము కూడా అధికారం దక్కించుకుంటామని ధీమా వ్యక్తం చేస్తున్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలో ఉందని, రాష్ట్రంలో (మిగతావార్త 2వ పేజీలో)

## నూతన కోర్టు భవనాల నిర్మాణ పనులు పూర్తి చేయాలి

### త్వరితగతిన న్యాయ సేవలకు వినియోగంలోకి తీసుకురావాలి

### హైకోర్టు జస్టిస్ పి.శ్యామ్ కోసి, కె.శరత్

### రామన్నపేటలో నాలుగు కోర్టుల భవన సముదాయానికి శంకుస్థాపన



**రామన్నపేట, మేజర్ న్యూస్:**నూతన కోర్టు భవనాల నిర్మాణ పనులు పూర్తి చేయాలని హైకోర్టు జస్టిస్ పి.శ్యామ్ కోసి, కె.శరత్ అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని కొమ్మాయిగూడెం రోడ్డు సమీపంలో రూ.34కోట్ల 50లక్షల వ్యయంతో నిర్మించనున్న నాలుగు కోర్టుల భవనాలకు ఆదివారం శంకుస్థాపనలు చేశారు. అనంతరం సర్వమత ప్రార్ధనలు చేశారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బి.విజయసేన్ రెడ్డి, జస్టిస్ సృజన కళాసికం, జస్టిస్ కె.లక్ష్మణ్, జస్టిస్ నర్సింగరావు, నందికొండ, జస్టిస్ వాకిటి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రామన్నపేట మండల కేంద్రంలో నూతన అదనపు జిల్లా సెషన్ కోర్టుతో పాటు పలు కోర్టు భవనాలకు భూమి పూజ చేయడం సంతోషదాయకమైన విషయమని అన్నారు. కోర్టు భవనాలను త్వరితగతిన పూర్తి చేసి న్యాయ సేవలకు వినియోగంలోకి తీసుకురావాలని పేర్కొన్నారు.జస్టిస్ వాకిటి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ... యాదాద్రి భువనగిరి జిల్లాలోని రెండవ అదనపు జిల్లా సెషన్ కోర్టు రామన్నపేటలో ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. (మిగతావార్త 2వ పేజీలో)

## జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు

### పోలీసు అనుమతి లేకుండా ర్యాలీలు, సమావేశాలు, బహిరంగసభలు నిర్వహించవద్దు

### సూర్యాపేట ఎస్పీ నర్సింహ



**సూర్యాపేట క్రైం, మేజర్ న్యూస్:** సూర్యాపేట జిల్లావ్యాప్తంగా శాంతిభద్రతలదృష్ట్యా ఫిబ్రవరి 28 వ తేది వరకు "30 పోలీస్ ఆక్ట్" అమల్లో ఉంటుందని ఎస్పీ నరసింహ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా.ఎలాంటి ర్యాలీలు, సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, బహి రంగ సభలు, ప్రజలు గుమిగూడి, ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి, సన్నాహాలు చేయ రాదని తెలిపారు. అనుమతులు లేకుండా ప్రజల శాంతిభద్రతలకు భంగం కలిగించే. కార్యక్రమాలు నిర్వహిస్తే, నిర్వాహకులపై చట్టపరమైనచర్యలు తప్పవని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు.సోషల్ మీడి యా నందు అనవసరమైన విషయాలను, అసత్యాల ను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయ బడతాయని తెలిపారు.చట్టపరంగా జారీచేసినఆదే శాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం చర్యలు తప్పవు అని తెలిపారు. బాణాసంచా, డీజేలు ఉపయోగించవద్దు. అని ఎస్పీ కె నరసింహ తెలిపారు.

## కేంద్ర బడ్జెట్ తెలంగాణకు గుండు సున్నా..

### ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం



**మునుగోడు,మేజర్ న్యూస్:**
కేంద్రబడ్జెట్ తెలంగాణకు గుండు సున్నా కార్పొరేట్లకు వరం అని సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు.కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన 2026 -27 వార్షిక బడ్జెట్ తెలంగాణ ప్రజల ఆశలపై నీళ్లు చల్లిందని, ఇది పూర్తిగా నిరాశజనకమని ఆయన ఆదివారం ఒక ప్రకటనలో విమర్శించారు. రాష్ట్రంనుండి కేంద్రానికి వేల కోట్ల రూపాయల పన్నులు వెళ్తున్నప్పటికీ, తిరిగి నిధులు కేటాయించడంలో కేంద్రం మరో సారి తెలంగాణ పట్ల వివక్ష చూపిందని ఆయన మండిపడ్డారు.విభజనహామీ లైన కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు పరిశ్రమ ఊసేఎత్తకపోవడం కేంద్ర ప్రభుత్వ చిత్తశుద్ధి లేమికి నిదర్శనమని అన్నారు. వ్యవసాయ ఆధారిత దేశంలో, రైతుల సంక్షేమాన్ని కేంద్రం గాలికి వదిలేసిందనీ ఆగ్రహంవ్యక్తం చేశారు. స్వామి నాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం పంటలకు కనీస మద్దతు ధరచట్టంపై ఎలాంటి ప్రకటన చేయకపో వడం దారుణమన్నారు.ఎరువుల సబ్సిడీ లలో కోత విధించడం నల్లగొండ వంటి వ్యవసాయ ఆధారిత జిల్లాల రైతులపై పెనుభారం మోపుతుందన్నారు. పోచం పల్లి, నారాయణపూర్, పుట్టపాక వంటి ప్రాంతాల్లోని చేనేత కార్మికులు ఎప్పటి నుండో కోరుతున్నట్లుగా, చేనేత ఉత్పత్తులపైజీఎస్టీని ఎత్తివేయకపోవడం శోచనీయం అన్నారు. నల్లగొండజిల్లా ఫ్లోరోసిస్ బాధితుల పునరావాసానికి లేదా ఫ్లోరోసిస్ రీసెర్చ్ సెంటర్ బలోపేతానికి ప్రత్యేక నిధులు కేటాయించకపోవడంవిచారకరంఅని అవేదన వ్యక్తం చేశారు. అలాగే రీజినల్ రింగ్ రోడ్ భూసేకరణకు సంబంధించి కేంద్రవాటా నిధులపై స్పష్టత లేదన్నారు.పెట్రోల్, డీజిల్ ధరలను జీఎస్టీ పరిధిలోకి తీసుకురాకపోవడం వల్ల నిత్యావసర ధరలు సామాన్యుడికి అందుబాటులో లేకుండా పోతున్నాయన్నారు. దేశంలో నిరుద్యోగం పెరుగుతుంటే,యువతకు ఉపాధి కల్పించే నిర్దిష్ట ప్రణాళికలేవీ ఈ బడ్జెట్‌లో లేవన్నారు. కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ 9 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టినా ఈ బడ్జెట్ కేవలం అంకెల గారడీ తప్ప, సామాన్య ప్రజలకు, రైతులకు, కార్మికులకు ఒరిగే దేమీ లేదని, ఇది పూర్తిగా కార్పొరేట్ అన ుకూల బడ్జెట్ అని ఆయన అభివర్ణిం చారు.రాష్ట్ర హక్కుల సాధన కోసం రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో గళం విప్పుతామని హెచ్చరించారు.

## 80 మంది అభ్యర్థులు పోటీ

మోత్కూర్, మేజర్ న్యూస్: మోత్కూర్ మున్సిపల్ కు జరగనున్న రెండవ సాధారణ ఎన్నికలలో భాగంగా ఆదివారం ఎలాంటి ఉపసంహరణలు జరగలేదని మున్సిపల్ కమిషనర్ కె సతీష్ కుమార్ ఆదివారం తెలిపారు.జనవరి 28 నుంచి 30 వరకు స్వీకరించిన 107 నామినేషన్లు అన్ని సక్రమంగానే ఉన్నాయని రెండో రోజు ఎలాంటి ఉపసంహరణలు జరగలేదని పేర్కొన్నారు.

## కెసిఆర్‌కు నోటీసులు ఇవ్వడం శోచనీయం



**తుర్కపల్లి, మేజర్ న్యూస్:** తుర్కపల్లి మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నటువంటి కక్షపూరిత రాజకీయా నిర్ణయాలకు నిరసనగా మండలంలోని అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలను చేపట్టినట్టు తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు నీట్ విచారణ నోటీసులు ఇవ్వడం దురదృష్టకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు బోయిని సత్తయ్య, సర్పంచులు సీతరాజు, సుధాకర్ నాయక్, బద్దు నాయక్ మాజీ ఎంపీటీసీలు పలుగుల నవీన్ కుమార్, తలారి శ్రీనివాస్, భాస్కర్ నాయక్ ,మాజీ సర్పంచులు గుంటి శ్రీశైలం, సురేష్ ,ఇమ్మడి మల్లప్ప, నాంసాని సత్యనారాయణ ,పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ చెక్కల మల్లేశం, ఉపసర్పంచ్ బాల్ నర్సయ్య నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ఘనంగా ఉమామహేశ్వర స్వామి కళ్యాణం



**గుర్రంపోడ్, మేజర్ న్యూస్:** గుర్రంపోడ్ మండలం చామ్లెడ్ గ్రామంలోని శ్రీ శ్రీ ఉమామహేశ్వర దేవాలయంలో మాఘమాసాన్ని పురస్కరించుకుని ఆదివారం శివ పార్వతుల కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. లోకకళ్యాణార్థం నిర్వహించిన ఈ వేడుకలో భాగంగా సత్యనారాయణ స్వామి వ్రతాన్ని కూడా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.హైదరాబాద్ వాస్తవ్యులు పెండ్యాల రాంబాబు రావు - తనూజ దంపతుల ఆధ్వర్యంలో ఈ పూజా కార్యక్రమాలు జరిగాయి. ఆగమ శాస్త్ర పండితులు అన్నేపర్తి శివాజీ శర్మ, కాటేపల్లి సాయి చక్రధర్ శర్మల పర్యవేక్షణలో ఆలయ అర్చకులు కొప్పోజు నాగరాజు వేద మంత్రోచ్ఛారణల మధ్య కళ్యాణ ఘట్టాన్ని శాస్త్రోక్తంగా పూర్తి చేశారు.ఈ కార్యక్రమంలో అన్నేపర్తి వెంకటరమణ శర్మ, రాజేశ్వరి,ఏలూరు జ్యోతి, ఏలూరి దీపక్ రావు-ఉష కుటుంబ సభ్యులు,శివ స్వాములు మరియు చామ్లెడ్ గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.కళ్యాణం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం



**మోత్కూర్, మేజర్ న్యూస్:**మండలంలోని పనకబండ గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పై రాజకీయ కక్షతో సిట్ పేరుతో అక్రమంగా విచారణకు పిలవడాన్ని నిరసిస్తూ మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ఆదేశానుసారం పనక బండ బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు లోతుకుంట స్వామి ఆధ్వర్యంలో ఆదివారం సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లోతుకుంట రేణుక అనిల్, మాజీ సర్పంచ్ బత్తిని తిరుమలేష్, గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి బత్తిని మహేష్, వార్డ్ సభ్యులు బత్తిని మల్లేష్, పైళ్ల బుచ్చయ్య, నల్లపోగుల ఉప్పలయ్య,పొన్నెబోయిన మత్స్యగిరి, పొన్నెబోయిన అజయ్, బత్తిని రామలింగయ్య, నల్లపోగుల సతీష్, పొన్నెబోయిన నర్సయ్య, బత్తిని సుదర్శన్,ఓర్సు ఇద్దయ్య, లోతుకుంట అజయ్, ఓర్సు నర్సింహా, మురళి, సత్తయ్య, మల్లేష్, లింగయ్య,శేఖర్, బుగ్గ రాములు,అక్బర్,నజీర్ పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



**అడ్డగూడూరు, మేజర్ న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండలం చౌల్లరామారంలో జాతీయ రహదారిపైబీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. రేవంత్ రెడ్డికి పరిపాలన సాధ్యం కాక తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చి పెట్టిన కేసీఆర్ ను విమర్శించడమే పనిగా పెట్టుకున్నాడని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రేణుక కిరణ్, ఉప్ప సర్పంచ్ తోట క్రిష్ణ రెడ్డి, పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వాముల జాతర



**పెన్ పహాడ్, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని చీదేళ్ల గ్రామంలో ఆదివారం బొడ్రాయి వద్ద గ్రామ సర్పంచ్ వరి కళ్ళు పద్మ శ్రీనివాస్ దేవాలయ కమిటీ చైర్మన్ రణబోతు శ్రీనివాస్ రెడ్డి వైస్ చైర్మన్ కీర్తి ఎలమంచయ్యలు కొబ్బరి కాయలు కొట్టి శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వాముల జాతరను ప్రారంభించారు. పోలోజు పాండయ్య చారి ఇంటి నుంచి శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వాముల అమ్మవారిని బయటికి వెలదీసి గ్రామంలో డప్పు చప్పుల్లతో కోలాట నృత్యాలతో గ్రామంలో అమ్మవారిని ఊరేగింపు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..సోమవారం రోజున కోలాటాలతో ప్రభ బండ్ల ఊరేగింపు తంగళ్ల గూడెంలో అమ్మవారు ఊరేగింపు మంగళవారం రోజున రాష్ట్రస్థాయి కోలాట పోటీలు అన్నదాన కార్యక్రమంచెట్లముకుందపురం గ్రామంల అమ్మవారు ఊరేగింపు రాత్రిసమయంలో డాన్స్ బేబీ డాన్స్. కార్యక్రమం.బుధవారం రోజున రాష్ట్రస్థాయి కబడ్డీ,ట్రాక్టర్ రివర్స్ పోటీలు చిన్న సీతారాం తండలో అమ్మవారు ఊరేగింపు రాత్రి సమయంలో డాన్స్ బేబీ డాన్స్ ప్రోగ్రాం. గురువారం రామన్న గూడెంలో అమ్మవారు ఊరేగింపు శుక్రవారం కబడ్డీ స్థాయి ఫైనల్స్. నరసరావుపేట ఆధ్వర్యంలో డాన్స్ బేబీ డాన్స్ ప్రోగ్రాంశనివారం శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వాముల కళ్యాణ మహోత్సవం. ( చంద్రపట్నం ) నిర్వహించబడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో.. గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ దేవరం ప్రభాకర్ రెడ్డి.,మాజీ ఎంపిటిసి గుర్రం అమృత రెడ్డి, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు దొంతగాని రాంబాబు,వెన్న అంజిరెడ్డి,సైదిరెడ్డి, అన్నెంలక్ష్మణ్, వెంకటరాజు, గొట్టిపర్తి గోపయ్య,ప్రవీణ్,అనిత, రాంబాబు, మహేశ్వరి, గోపయ్య, పిచ్చయ్య, రామకృష్ణ,వెంకన్న, శ్రీలత, సక్కుబాయి, లక్ష్మి పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ శ్రేణుల నిరసనలు



కనగల్, మేజర్ న్యూస్: తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ను సెట్ నోటీసులు జారీ చేయడానికి నిరసిస్తూ ఆదివారం మండలంలోని 31 గ్రామపంచాయతీలో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు యాదయ్య , మాజీ ఎంపీపీ కరీం పాషా ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తుందన్నారు. కెసిఆర్, కేటీఆర్ లతోపాటు బనయించడం దారుణం అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పాలకూరి సైదులు గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు దోమలపల్లి యాదగిరి, గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్ మొహమ్మద్ అస్లాముద్దీన్ , ఎయిర్టెల్ శంకర్ నాథ్, శిరసాల కిషన్, రాయల గిరి, ఎటెల్లి జనార్ధన్, రాయల సాయి, మండలంలోని నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అందరి కళ్ళు 'నీలగిరి వైపే

(మొదటిపేజీ తరువాయి)

కూడా బిజెపి రాబోతుందని ప్రజలు తమ పార్టీకే పెద్ద ఎత్తున మద్దతిస్తున్నారని నాయకులు పేర్కొంటున్నారు. కాంగ్రెస్ మేయర్ పీఠం దక్కాలంటే కూడా బిజెపి కార్పొరేటర్ ల ఓట్లు కీలకం కానున్నాయి. అధికార కాంగ్రెస్ కు 22 వార్డుల్లో బలం కనిపిస్తుంది మిగతా వార్డుల్లో టిఆర్ఎస్ బిజెపి పార్టీల కార్పొరేటర్ లు గెలుపొందే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. అధికార కాంగ్రెస్ మాత్రం ప్రజలు తమ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి పట్టం కడతారని భావిస్తున్నప్పటికీ ఓటర్ల మదులు ఏముందో అర్థం కావడం లేదు. టిఆర్ఎస్ గతంలో చేసిన అభివృద్ధిని పేర్కొంటూ ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేక తను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగుతున్నారు. బిజెపి కూడా నల్గొండ పట్టణంలో 6 నుంచి 8 స్థానాలు కైవసం చేసుకునే అవకాశం లేకపోలేదు. నల్గొండ మేయర్ పీఠంతో పాటు ఇతర మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ ఎలాగైనా గెలుపొంది తీరాలని ప్రజల వద్దకు వెళుతున్నప్పటికీ ఆ పార్టీలో కొంత అసమతి నెలకొండడంతో ప్రతిపక్ష టిఆర్ఎస్ కు కలిసి వస్తుందని మాజీ ఎమ్మెల్యేలు పేర్కొంటున్నారు. ఏదేమైనప్పటికీ నల్లగొండ మేయర్ పీఠం తో పాటు ఉమ్మడి జిల్లాలోని 17 మున్సిపాలిటీలో చైర్మన్ స్థానాలను గెల్పొందేందుకు అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష టిఆర్ఎస్, బిజెపి నాయకులు ఓటర్ల ముందుకు వెళ్తున్నారు. ఓటర్లు దేవుళ్ళు ఏ పార్టీకి అనుకూల తీర్పు ఇవ్వనుందో వేచి చూడాల్సిందే...?

## నూతన కోర్టు భవనాల నిర్మాణ పనులు పూర్తి చేయాలి

(మొదటిపేజీ తరువాయి)



కోర్టు స్థలం కోసం సొంత పట్టా భూమి సైతం స్వచ్ఛందంగా రోడ్డుకు కేటాయిం చడం అభినందనీయమని అన్నారు. అందరి సహకారంతోనే నూతన కోర్టుల భవనాలు అవుతున్నాయని తెలిపారు. జస్టిస్ నర్సింగ్ రావు నందికొండ మాట్లాడుతూ... బిల్డింగ్ నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తయ్యే విధంగా జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. జస్టిస్ సృజన మాట్లాడుతూ అన్ని సౌకర్యాలతో కూడిన నాలుగు కోర్టు భవనాలు రెసిడెన్షియల్ బిల్డింగ్స్ నిర్మాణం చేయడం సంతోషమని అన్నారు. జస్టిస్ విజయ్ సేన్ రెడ్డి మాట్లాడుతూ... కోర్టుకు వచ్చిన వ్యక్తి పని పూర్తి అయ్యేవిధంగా, సత్వర నాయం జరిగే విధంగా అలాంటి జడ్జిలను నియమించుకోవాలని అన్నారు. మన ఆలోచనలు ఎప్పుడు కొత్తగా ఉంటే ఇలాంటివి జరుగుతాయని అన్నారు. బిల్డింగ్ పాతదైన న్యాయం ఎప్పుడూ కొత్తగా ఉండాలని అన్నారు.జస్టిస్ కూనూరు లక్ష్మణ్ మాట్లాడుతూ... రామన్నపేటలో భవన సముదాయం త్వరగా నిర్మించి అందుబాటులోకి తీసుకురావాలని ఆయన అన్నారు. నిర్మాణంలో అనేక ఆటంకాలు ఉంటాయని వాటన్నిటినీ అధిగమించి పూర్తిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి ఏ.జయరాజు, జిల్లా కలెక్టర్ హనుమంతరావు, ఎస్పీ ఆకాంక్ష యాదవ్, సీనియర్ సివిల్ జడ్జ్ సబిత, జూనియర్స్ వీల్ జడ్జ్ శిరీష, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎండి మజీద్, చౌటుప్పల్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బాల్యం వెంకటాచలం, సీనియర్ న్యాయవాదులు యపల కృష్ణారెడ్డి, అశోక్ కుమార్, కంపాటి యాదగిరి, యాదాసు యాదయ్య, నకిరేకంటి మోగులయ్య, జినుకల ప్రభాకర్, హనుమంతు గౌడ్, ప్యానల్ లాయర్ మామిడి వెంకటరెడ్డి, ఏజిపి సుక్క శ్రవణ్ కుమార్, బి.అశోక్ కుమార్, జగతయ్య, డేవిడ్ బాలరాజు, శ్రీశైలం స్వామి రమేష్, అజీజ్ జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

## తొలిరోజు 6 మంది అభ్యర్థులు నామినేషన్ల ఉపసంహరణ

**చౌటుప్పల్, మేజర్ న్యూస్:** పురపాలక రెండవ సాధారణ ఎన్నికలు 2026 లో భాగంగా ఆదివారం నామినేషన్ లో ఉపసంహరణ ప్రక్రియ తొలిరోజు ప్రారంభమైంది.ఈ సందర్భంగా 5వ వార్డు కొండూరు వెంకటేశం,10వ వార్డు వసనం ఎల్లుబాయి, 18 వ వార్డు కరెంటోతు రవీందర్, రాతుల సోను నాయక్, 19వ వార్డు వర్కల రాము,20వ వార్డు ఎస్ కే జానీ బాబా లు తమ నామినేషన్లు ఉపసంహరణ చేసుకున్నట్లు జిల్లా సహాయ ఎన్నికల అధికారి పుర కమిషనర్ గుత్త వెంకట్రాంరెడ్డి వెల్లడించారు.

## పాలకురాలిగా కాదు.. సేవకురాలిగా పనిచేస్తా కల్లెట్ల చంద్రకళ మారయ్య



**చండూర్, మేజర్ న్యూస్:** పాలకురాలిగా కాదు మీ ఇంటి సేవకుడరాలిగా పనిచేస్తాననిచండూర్ మున్సిపాలిటీలో 1వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కల్లెట్ల చంద్రకళ మారయ్య అన్నారు.మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో చండూర్ మున్సిపాలిటీలో ఒకటవ వార్డు కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి కల్లెట్ల చంద్రకళ మారయ్య తమ వార్డులో ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. చేతి గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని వార్డు ప్రజలను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధికి మున్సిపాలిటీలో 10 వార్డులలో కౌన్సిలర్ స్థానాల్లో కాంగ్రెస్ గెలుస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలే కాంగ్రెస్‌ను గెలిపిస్తాయని వివరించారు. 1వ వార్డు ప్రాంత ప్రజలకు సేవకురాలిగా నిలుస్తాను అన్నారు. వార్డు అభివృద్ధే తన లక్ష్యమని ఉద్ఘాటించారు. నిత్యం ప్రజలతో మవేఁకమై వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కోడి గిరిబాబు బ్రదర్స్. కోడి శ్రీనివాసులు. పున్న సైదులు వార్డు ఓటర్లు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రథోత్సవం

**భూదాన్ పోచంపల్లి మేజర్ న్యూస్:** భూధాన్ పోచంపల్లి మండల పరిధిలోని పెద్దగూడెం గ్రామంలోని ఉమా రామలింగేశ్వరస్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారము ఘనంగా రథోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పక్కీరు లత నర్సిరెడ్డి, ఉపసర్పంచ్ ఉప్పల శేఖర్ రెడ్డి, దేవాలయల చైర్మన్ ఏలూరు బాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ మన్నె పద్మారెడ్డి, ప్రభాకర్రెడ్డి, గట్టు రాంరెడ్డి, మక్బూల్, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి రథోత్సవం

**మర్రిగూడ, మేజర్ న్యూస్:** మండలంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి జాతర మహోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం రథోత్సవ కార్యక్రమాన్ని అశేష భక్తుల నడుమ సాగింది. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ సర్పంచ్ నక్క రాములమ్మ రవి, రా0రెడ్డి పల్లి గ్రామ సర్పంచ్ లపంగి నరసింహ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ాాచీా ఖీశీబఅఙ్‌అశీఅ నక్క లక్ష్మయ్య ఫౌండేషన్ నిర్వాహకులు నక్క రమేష్, నక్క శంకర్, నక్క వెంకటేష్. కుటుంబ సభ్యులు త్రాగునీరును పంపిణీ చేశారు. జాతర మహోత్సవానికి ఆయా పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు కార్య కర్తలు, ప్రజలు భారీగా చేరుకొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## మొక్కలు నాటిన హైకోర్టు న్యాయమూర్తులు



**రామన్నపేట, మేజర్ న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలో కోర్టు భవనాల శంకుస్థాపన కార్యక్రమం అనంతరం హైకోర్టు జస్టిస్ కూనూరు లక్ష్మణ్ స్వగ్రామం బోగారం గ్రామానికి విచ్చేయగా గ్రామ సర్పంచ్ కునూరు సాయికుమార్ గౌడ్ పూల బొకేలతో ఏడుగురు హైకోర్టు జస్టిస్ కి ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా, న్యాయమూ ర్తులతో శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం ప్రాంగణంలో మొక్కలు నాటేకార్యక్ర మం చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా, న్యాయమూర్తి కూనురు లక్ష్మణ్, పి శ్యామ్ కోసి ,కే శరత్ లు మాట్లాడుతూ పచ్చదనం పరిశుభ్రత ఎంతో ముఖ్య మని గ్రామ ప్రజలకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు హైకోర్టు న్యాయమూర్తులు, జస్టిస్ బి విజయసేనారెడ్డి, జస్టిస్ సృజన, జస్టిస్ కళాసికం, జస్టిస్ నర్సింగరావు నందికొండ, జస్టిస్ వాకిటి రామకృష్ణారెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతరావు, జిల్లా ఎస్పీ అఖిలేష్ యాదవ్, సీనియర్ సివిల్ జడ్జి సబితా, జూనియర్ సివిల్ జడ్జి శిరీష, లు మొక్కలు నాటారు. ఈ యొక్క కార్యక్రమంలో గ్రామపంచాయతీ నూతన పాలకమండలి, గ్రామ ఉపసర్పంచ్ బైకానిఉమా మహేష్ యాదవ్, వార్డ్ మెంబర్స్, గోగు ప్రమీల రమేష్ యాదవ్, కనుకు మల్లేశం, మేడి అంజనేయులు దేవి, నేరటి మానస సురేష్ యాదవ్, కదారి పావని పాపయ్య, గోగు సురేష్ యాదవ్, చిరగోని శిల్పా నవీన్ యాదవ్, వనం అండాలు యాదగిరి, భోగ సహదేవ్, పంచాయతీ కార్యదర్శి అయ్యప్ప రెడ్డి,పాల్గొన్నారు.

## బీసీ గురుకుల హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



**మునుగోడు,మేజర్ న్యూస్:** మునుగోడు మండలంలోని మహాత్మ జ్యోతిబా పూలే గురుకుల హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్ ) మండల అధ్యక్షుడు గోపగోని ఉదయ్ మరియు బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మాదగోని నరేందర్ గౌడ్ లు ఆదివారం వేర్వేరు ప్రకటనలో కోరారు.ఆదివారం మునుగోడు బీసీ బాలికల విద్యాలయంలోమాడిపోయిన అన్నం, కుళ్లిపోయిన పప్పు అందిస్తున్నారని ఆరోపణల నేపథ్యంలో వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.హాస్టల్‌లో విద్యార్థుల ఆరోగ్యాన్ని లెక్కచేయకుండా తినరాని ఆహారం పెట్టడం వల్ల విద్యార్థులు అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంపై ప్రశ్నించేందుకు వచ్చిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది.అదేవిధంగా, హాస్టల్ వెనక భాగంలో ప్రహరీ గోడ సరిగా లేకపోవడం వల్ల విద్యార్థులకు తీవ్రమైన అభద్రత నెలకొంది అని తెలిపారు. ఎప్పుడైనా ప్రమాదాలు జరిగే అవకాశముందని, అధికారులు ఇప్పటికైనా స్పందించాలని డిమాండ్ చేశారు.విద్యార్థుల ఆరోగ్యం, భద్రత పట్ల అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని, వెంటనే ఆహార నాణ్యతపై విచారణ జరిపి, ప్రహరీ గోడను తక్షణమే మరమ్మతులు చేయడంతో పాటు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఇకనైనా అధికారులు స్పందించి విద్యార్థులకు మెనూ ప్రకారం అందించాలని కోరారు.మునుగోడు మండల కేంద్రంలోని బిసి బాలికల పాఠశాలలో విద్యార్థులకు మాడిపోయిన భోజనం అందిస్తున్నారని తీవ్రంగా ఖండిస్తున్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 20 రోజులుగా విద్యార్థులకు మెనూ పాటించకుండా వారికి ఇష్టం వచ్చినట్టుగా ఉదయం మెనూ పాటించడం లేదు ఈరోజు మధ్యాహ్నం భోజనం బాగా లేక తినలేక వారి తల్లిదండ్రులు వెళ్లి చూస్తే అన్నం మాడిపోయినట్టుగా కూరగాయలు సరేగా లేక విద్యార్థులు రోజు పస్తులు ఉంటున్నారు వార్డెన్ చూసి చూడనట్టుగా మరియు ప్రిన్సిపాల్ ఏమాత్రం చూడకుండా ఉంటున్నారు ఇలా చేస్తే విద్యార్థులు హాస్టల్ కు రావాలంటే భయపడతారు.

## బాలికల విద్యాలయంలో ఫుడ్ పుడ్ పాయిజన్ అవాస్తవం



**మునుగోడు,మేజర్ న్యూస్:** మునుగోడు బీసీ గురుకులం బాలికల విద్యాలయంలో ఆదివారం ఫుడ్ పుడ్ పాయిజన్ అయినట్లు సామాజిక మాధ్యమాలలో వచ్చిన వార్తలు అవాస్తవం అని బీసీ గురుకులం బాలికల విద్యాలయం ప్రిన్సిపాల్ కంకణాల సంధ్యారాణి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గురుకుల బాలికల పాఠశాలలో మొదటి ఆదివారం తల్లిదండ్రులకు ఉండదని, ఈ నెల 2 సోమవారం నుండి ఇంటర్మీడియటు విద్యార్థులకు ప్రాక్టి కల్ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్నందున తల్లిదండ్రులకు అనుమతి ఇవ్వలేదనీ చెప్పమన్నారు. ఆయన గానికొంతమంది బాలికల తల్లిదండ్రులు బలవంతంగా లోపలికి వచ్చి వండిన భోజనాన్ని పరిశీలించారనీ తెలిపారు. కానీ ఫుడ్ పాయిజన్ అయినట్లు సామాజిక మధ్యమాల్లో వైరల్ అయిన వార్తలుఅవాస్తవం అన్నారు.

## గెలుపే లక్ష్యంగా దూసుకుపోతున్న తేలు కుంట్ల రాజకుమారి



**చండూరు, మేజర్ న్యూస్:** మున్సిపల్ ఎన్నికల్లో 1 వార్డు నుండి బిఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి తేలుకుంట్ల రాజ కుమారి చంద్రశేఖర్ పర్యటించి స్థానిక ఓటర్ల ను కలిసితమకు ఓటు వేసి గెలిపించగలరని మనవి చేశారు. అనంతరం 1 వ వార్డు ను అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు . ఇంటింటి ప్రచారంలో భాగంగా తమను ఆశీర్వదిస్తే టిఆర్ఎస్ పార్టీ ద్వారా సంక్షేమ పథకా లను పేద ప్రజలకు అందే విధంగా శాయశక్తుల కృషి చేస్తానని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కొలుగూరి రాంగోపాల్. మధు వార్డు ప్రజలు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం దిష్టిబొమ్మ దగ్ధం



**తుంగతుర్తి, మేజర్ న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కు రెండవసారి నోటీస్ ఇచ్చి విచారణ కు పిలువడాన్ని నిరసిస్తూ మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో తుంగతుర్తి మండలం లోని గొట్టిపర్తి.. వెలుగుపల్లి. బండరామారం. కేశవాపురం.. తూర్పుగూడెం.. గానుగుబండ. కె. కొత్తగూడెం. అన్నారం. సంగెం. గ్రామాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో. జటంగి రవి. మల్యాల రాములు. దొంగరి శ్రీనివాస్. మట్టిపెల్లి వెంకట్. మేడదుల రమేష్. కరుణాకర్. గుండగాని రాములు గౌడ్. కర్ణాకర్. గునిగంటే యాదగిరి. కళ్యాణ్. క్రాంతి. బర్ల సోమన్న. హరిబాబు. నగేష్. వెంకట్ నర్సు. మల్లెపాక రాములు. గడ్డం సోమేశ్. కొల్లూరు మహేందర్. ఆకారపు భాస్కర్. కోటమర్తి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కళా నైపుణ్యాన్ని అభినందించిన హైకోర్టు న్యాయమూర్తులు

### స్వయంగా మగ్గం నేసిన న్యాయమూర్తి పి శ్యామ్ కోషి



**రామన్నపేట, మేజర్ న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లారామన్నపేట నూతన కోర్టు భవనముల నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయమూర్తులు పి. శ్యామ్ కోషి రామన్నపేట మండలం బోగారంలో చేనేత మగ్గం నేతలను సందర్శించి న్యాయమూర్తి స్వయంగా మగ్గం నేసారు, చేనేతల కళా ప్రవీణ్యాన్ని అభినందించారు.వీరితో పాటు తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయ స్థానం న్యాయమూర్తులు జస్టిస్ కె. శరత్, జస్టిస్ కె.లక్ష్మణ్, జస్టిస్ బి.విజయసేన రెడ్డి, జస్టిస్ వాకిటి రామకృష్ణారెడ్డి, జస్టిస్ కె.సుజన, జస్టిస్ నర్సింగ రావు నందికొండ, రామన్నపేట న్యాయమూర్తులు,యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ జయరాజు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం

**కనగల్, మేజర్ న్యూస్:** కనగల్ మండలంలోని పగిడిమర్రి గ్రామంలో శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ ము వైభవంగా నిర్వహించారు. వేద పండితుల వారి మంత్రోత్సవాల నడుమ జరిగిన కళ్యాణ వేడుకకు వేలాదిగా భక్తులు తరలివచ్చి తలంబ్రాలు సమర్పించుకున్నారు. కళ్యాణానికి గ్రామ సర్పంచ్ నాగవల్లి అండాలు సైదులు పట్టు వస్త్రాలను సమర్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోలి నర్సిరెడ్డి, నాయకులు గోలి జగాల్ రెడ్డి, ఇరుకుల్ల రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి పెన్షన్ అందించిన సర్పంచ్



గరిడేపల్లి, మేజర్ న్యూస్: గరిడేపల్లి మండలం పరిధిలోని మంగాపురం సర్పంచ్ బత్తిని అంజయ్య ఆధ్వర్యం లో నడవలేని వృద్ధులకు మరియు వికలాంగులకు ఇంటింటికి తిరుగుతూ పెన్షన్ ఇప్పించడం జరిగింది.

## బీజేపీ నుండి కాంగ్రెస్ లో చేరిక

**చౌటుప్పల్, మేజర్ న్యూస్:** పుర పరిధి తాళ్లసింగారం కి చెందిన భాజపా 2వ వార్డు అధ్యక్షుడు మట్టపల్లి యాదగిరి, సుర్వి నరేష్ గౌడ్ లకు మాజీ ఎంపిపి తాడూరి వెంకట్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమం లో మాజీ వైస్ ఎంపిపి ఉప్పు భద్రయ్య, సుర్వి ఆంజనేయులు,కాంగ్రెస్ పార్టీ పుర అధ్యక్షుడు సుర్వి నర్సింహా గౌడ్, దొనకొండ కృష్ణ, గుత్తా శ్రీధర్ రెడ్డి, దొనకొండ నర్సింహా, ఉదరి నర్సింహా, కోసనం రాకేష్ రెడ్డి, బొంగు ప్రవీణ్, సుర్వి మహేష్, మట్టపల్లి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి ప్రోద్బలంతోనే కెసిఆర్‌కు సిట్ నోటీసులు

**హుజూర్నగర్ టౌన్, మేజర్ న్యూస్‌:** తెలంగాణ రాష్ట్ర సాధకుడు అభివృద్ధి ప్రబోధకుడు ఉద్యమ నేత తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ పై వారి కుటుంబ సభ్యులపై ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి ప్రభుత్వం అక్రమంగా కక్షపూరితంగా పెడుతున్న రాజకీయ కేసుల్లో భాగంగానే ఆదివారంకేసీఆర్ సిట్ నోటీసులను జారీ చేయడం జరిగిందన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో వికృత రాజకీయ క్రీడతో తాత్కాలికంగా శునకానందం పొందడానికి ఆదివారం కేసీఆర్ పై సిట్ విచారణ చేపట్టడం రాజ్యాంగ విరుద్ధ అప్రజాస్వామిక చర్య అని కొప్పుల సైదిరెడ్డి ధ్వజమెత్తారు కాంగ్రెస్ ప్రభుత్వం సుప్రీంకోర్టు మార్గదర్శకాలను కానీ రాజ్యాంగవ్యవస్థలను కానీ పరిగణలోకితీసుకోకుండా పక్షపాత ధోరణితో నియంతృత్వంగా వ్యవహరిస్తుందిఅని ఇటువంటిచర్యలను తెలంగాణ సమాజం హర్షించదన్నారు ఇచ్చిన హామీలను అమలు చేయలేని చేతగాని దద్దమ్మ ప్రభుత్వం ఇది అని ఎన్నికల వాగ్దానాల నుంచి నైనీ బొగ్గు గనుల కుంభకోణం నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగా తల తోక లేని ఫోన్ ట్యాపింగ్ కేసును తెరపైకి తీసుకువచ్చి అవినీతి సంపాదన వాటాలలో ముఖ్యమంత్రికి మంత్రులకు మధ్య వచ్చిన గొడవల నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి ఈ ప్రభుత్వం నానా తంటాలు పడుతుందన్నారు కాంగ్రెస్ పాలనలో ప్రజల వాక్ స్వాతంత్ర్యాన్ని హరించే విధంగా నిరసన తెలిపే స్వేచ్ఛను కూడా కోల్పోయారన్నారు ఈ ప్రభుత్వం పోలీసులను అడ్డం పెట్టుకొని అక్రమ కేసులు ముంద ˇస్తు అరెస్టులతో ప్రజలను నిలవరించాలనుకోవడం ముఖ్యమంత్రి




రేవంత్ రెడ్డి అవివేకానికి నిదర్శనం అన్నారు కెసిఆర్ ను ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణకు పిలవడాన్ని ఖండిస్తూ హుజూర్ నగర్‌లో నిరసన కార్యక్ర మానికి బయలుదేరిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులను ముందస్తు అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు ముందస్తు అరెస్ట్ అయిన వారిలో మండల ప్రధాన కార్యదర్శి సయ్యద్ అబ్దుల్ నబి సర్పంచులు అద్దంకి సైదేశ్వర రావు గవిని లింగస్వామి మాజీ సర్పంచులు అన్నెం శిరీష కొండారెడ్డి షేక్ అలీ ఉప సర్పంచ్ వెంగళరావు మాజీ పిఎసిఎస్ చైర్మన్ కామిశెట్టి వెంకటేశ్వర్లు బిఆర్ఎస్ నాయకులు సారెడ్డి భాస్కర్ రెడ్డి ఎండి ముజీబ్ నంది రెడ్డి సైదిరెడ్డి షేక్ హుస్సేన్ మియా వీరమల్ల సుందరయ్య దుర్గి నరసింహారావు మేడి రాము కడియాల రమేష్ ఇస్మాయిల్ సుందర్ రాంబాబు సతీష్ సైదా రాము పాల్గొన్నారు.

# యాదవ సంఘం గ్రామ కమిటీ ఎన్నిక



**బొమ్మలరామారం, మేజర్ న్యూస్:** బొమ్మల రామారం గ్రామ యాదవ్ సం ఘం కమిటీ ఎన్నిక ఆదివారం మండల కేంద్రంలో జరిగింది. అధ్యక్షుడుగా రాసాల ప్రవీణ్ కుమార్ యాదవ్, ఉపాధ్యక్షులు ముఖ్యర్ల మధు యాదవ్, ప్రధాన కార్యదర్శి గూదె యాదగిరి, కోశాధికారి మల్లె బోయిన నరిసింహ, కార్యదర్శి కర్నెకంటి రాజు గా ఎన్నుకున్నారు.

# వీరారెడ్డిపల్లిలో ఉచిత వైద్య శిబిరం




**తుర్కపల్లి , మేజర్ న్యూస్‌:** తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామంలో శ్రీనిధి ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఘట్కేసర్ కు చెందిన జాతీయ సేవా పథకం వాలంటీర్ల ఆధ్వర్యంలో గ్రామ వికాస్ ప్రత్యేకత ఏడు రోజుల శిక్షణ లో భాగంగా మూడవరోజు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ప్రీతి జీవన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో కంటి, దంత, సాధారణ ఆరోగ్య ,హృదయ పరీక్షలు నిర్వహించి వైద్య సేవలను అందించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ తునికి లక్ష్మీరామిరెడ్డి పరిశీలించి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో రాజకీయ ప్రత్యర్థులను వేధించడం తగదు

**మునుగోడు,మేజర్ న్యూస్:** ప్రజాస్వామ్యంలో రాజకీయ ప్రత్యర్థులను వేధించ ˇడం తగదని బిఆర్ఎస్ పార్టీ మునుగోడు మండల అధ్యక్షుడు మందుల సత్యం అన్నారు.సిట్ పేరుతో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కె. చంద్రశేఖర్ రావుని విచారణకు పిలవడాన్ని నిరసిస్తూ ఆదివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని దగ్ధంచేసి ప్రభుత్వ తీరుపై తీవ్రఆగ్రహం వ్యక్తం చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ సిట్ పేరిట రాష్ట్ర ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.ప్రజలు దీనికి తగిన సమాధానం ఇస్తారని హెచ్చరించారు.తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన కేసీఆర్ పై ఇలాంటి చర్యలు సరికాదని పేర్కొన్నారు. కేసీఆర్ ప్రతిష్ఠను దెబ్బతీయాలనే ఉద్దేశంతోనే ఈ సిట్ వ్యవహారం తెరపైకి తీసుకువచ్చారని మండిపడ్డారు. ఇలాంటి చర్యలను బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని తెలిపారు.ఈ నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పగిళ్ల సతీష్ ,పోలగోనీ సైదులు, జంగిలి సాంబయ్య,గజ్జల బాలరాజు,ఏడవల్లి సురేష్ కుమార్,



కందుల రాజు గౌడ్, ఏరుకొండ శ్రీనివాస్, ఈద శరత్ బాబు,పూల వెంకటేష్, బోయపర్తి సురేందర్, బోయపర్తి సైదులు,బేరీ గురుపాదం, నందిపాటి వెంకన్న ,అయితగోని శేఖర్ ,సోషల్‌మీడియా కన్వీనర్ లు దోటీ కరుణాకర్,పందుల సురేష్, బండారు శ్రీనివాస్ ,గుర్రాల సురేష్, వరంగంటి శంకర్,పందుల పాపయ్య, గురజాల శ్రవణ్ , చింతల లోకేష్, బంగారు రవి, శిర్గమల్ల హరిబాబు, ముంత మరేష,పందుల రాజేష్, గడగోటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# అడవిదేవులపల్లిలో బిఆర్ఎస్ శ్రేణుల నిరసన



**అడవిదేవులపల్లి, మేజర్ న్యూస్:** కల్వకుంట్ల చంద్రశేఖర రావు మాజీ ముఖ్యమంత్రి విచారణ పేరుతో సిట్ నోటీసు ఇచ్చి వేధిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను అడవిదేవులపల్లి గ్రామపంచాయతీ నందు దహనం చేయ ˎడం జరిగింది.కార్యక్రమంలో ధనావత్ బాలాజీ నాయక్, మాజీ ఎంపీపీ కుర్ర సేవ నాయక్, మాజీ జెడ్పిటిసి కొత్త మర్రెడ్డి, మాజీ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు కుర్ర శ్రీను, మండల టిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి కేశ బోయిన కొండలు, మాజీ ఉప సర్పంచ్ బండి వెంకటేశ్వర్లు, గ్రామ టిఆర్ఎస్ అధ్యక్షులు పాత లోతు ముని నాయక్ సర్పంచ్ పాతులోత్ రామకోటి, రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ పెరుమాళ్ళ శ్రీనివాస్ ,మాజీ సర్పంచ్ దైద వెంకయ్య, మాజీ ఉప సర్పంచ్ పాతులోత్ లాల్ సింగ్ పాతులోత్ మాంగ్య, బొల్లంపల్లి దుర్గయ్య, కరం రోజు రవి బిఆర్ఎస్ నాయకులు పిల్లి సింగన్న, మాజీ సర్పంచ్ రమావత్ మధు, బిఆర్ఎస్ నాయకులు కాటం మల్లికార్జున్ పాల్గొన్నారు.

# 50 ఏళ్ల తర్వాత కలుసుకున్నారు

## ఘనంగా పూర్వ విద్యార్థుల స్వర్ణోత్సవ సమ్మేళనం



**హుజూర్ నగర్ టౌన్, మేజర్ న్యూస్‌:** 1974-75 బ్యాచ్ విద్యార్థులు 50 సంవత్సరాల తర్వాత ఒకటయ్యారు. పద్మశాలి భవనంలో ఆదివారం పూర్వ విద్యా ర్థుల స్వర్ణోత్సవ సమ్మేళనం అంగరంగ వైభవంగా జరుపుకున్నారు ఒక్కొక్కరు వివిధ హోదాలో ఉంటూ మనవాళ్ళు మనవరాలతో సంతోషంగా సరదాగా జరుపు కుంటూ ఆనందంగా జీవించే ఇన్ని సంవత్సరాల తర్వాత ఒకరికి ఒకరు ఆప్యాయతగా అలకరించుకుం టూ స్నేహాన్ని గుర్తు చేసుకుంటూ ఆనాడు చేసిన సంఘటనలు నెమరు వేసు కుంటూ ఆనందంగా గడిపారు ఈ బ్యాచ్ లోనే మరణించిన స్వర్గీయ సహవి విద్యార్థులకు నివాళులర్పిస్తూ వారిని కూడా స్మరించుకుంటూ జ్ఞాపకాలను గుర్తు చేసుకోవటం ఎంతో అనుభూతిని కలిగించింది ఒకరికొకరు దూరంగా ఉన్న మన స్నేహాలు గుర్తుండే విధంగా ఒక్కొక్కరి ఇంట్లో మన బ్యాచ్ ఫోటోలు ఉండా లంటూ అప్పటికప్పుడు గ్రూప్ ఫోటోలు తీసుకొని ఒకరికి ఒకరు పంచుకొని ఆనంద కలయికుల మధ్య గ్రూప్ ఫోటోలతో ఆనందంగా గడిపా రు ఈ కార్య్ర కమంలో నాటి ఉపాధ్యాయ బృందం అరవపల్లి రంగారావు, అంకతి అప్పయ్య, నారాయణంరఘునాథ్, స్వయంపాకుల వెంకటేశ్వర శాస్త్రి, సారగండ్ల సత్తయ్య, ఉల్లెందుల మంగయ్య,పూర్వ విద్యార్థులు చింతలపూడివిద్యాకర్ బరిగల వీరయ్య, జక్కుల వెంకటేశ్వర్లు, జగదీష్ చంద్ర ప్రసాద్, బారు వెంకటేశ్వర్లు, కొడాటి శ్యాంసుందర్రావు లక్కాకుల వెంకటకృష్ణ ఏ టూరి మధు సూధన్ రావు ఎస్ హరి ప్రసాద్, ఊసా రవికుమార్, అద్దంకి శ్రీని వాస్‌పాల్గొ న్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజలు బుద్ధి చెబుతారు



**చండూర్, మేజర్ న్యూస్‌:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్నం చేసిన బిఆర్ఎస్ శ్రేణులు. చండూరు మండలం లోని వివిధ గ్రామాలలో ఆదివారం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు.బిఆర్ఎస్ అధినేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పై రేవంత్ రెడ్డి సర్కార్ చేస్తున్న రాజకీయ కక్ష సాధింపు చర్యలపై చండూరు మండలం బిఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోన్ టాపింగ్ కేసు పై ఆదివారం కేసీఆర్ సీట్ విచారించి నేపథ్యంలో మండల వ్యాప్తంగా నిరసనలు ధర్నాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్నం చేసి ఆందోళన తెలిపారు. రోడ్లపై నిరసన వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు చేయడం చేతకాక తెలంగాణ ప్రజలను మభ్య పెట్టడానికి రోజుకు ఒక నాటకం ఆడుతున్నారని ఇదేవిధంగా కాంగ్రెస్ సర్కార్ రేవంత్ రెడ్డి కక్షపూరిత చర్యలకు పాల్పడితే రానున్న రోజుల్లో తెలంగాణ ప్రజలు వీరికి బుద్ధి చెప్పడం ఖాయమని పలువురు అభిప్రాయపడ్డారు. చండూరు మండలంలోని వివిధ గ్రామాలలో టిఆర్ఎస్ సర్పంచులు గ్రామ శాఖ అధ్యక్షులు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సాగర్ హైవేపై డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు



**చింతపల్లి, మేజర్ న్యూస్‌:** తాగి వాగనాల నడిపిన , మైనర్లకు వాహనాలు ఇచ్చిన మోటర్ వెహికల్ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని చింత ˇపల్లి ఎస్సై ముత్యాల .రామ్మూర్తి అన్నారు. ఆదివారం మధ్యాహ్నం సాగర్ హైవే మాల్ రిజర్వాయర్ వద్ద వాహన తనిఖీలు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. వాహన తనీకి స్పెషల్ డ్రైవ్ లో భాగంగా 15 మంది వ్యక్తులపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# కెసిఆర్ పై సిట్ విచారణకు నిరసనగా మండల వ్యాప్తంగా బిఆర్ఎస్ ఆందోళనలు

## పోలీస్ స్టేషన్ ముందు బిఆర్ఎస్ నేతల ధర్నా

**మునగాల,మేజర్ న్యూస్ :**ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 14 సంవత్సరాలు శాంతియుతంగా ప్రజా ఉద్యమాన్ని నడిపి యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజల చిరకాల వాంఛ అయిన స్వరాష్ట్రాన్ని సాధించిన తెలంగాణ జాతిపిత తెలంగాణ స్వరాష్ట్ర సాధకుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై సిట్ విచారణ పేరుతో అక్రమ కేసులు బనాయించి అవమానపరిస్తే రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలు కేసీఆర్ సైన్యం,అగ్నిజ్వాలలై ఎగసిపడి మరోసారి తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ఉద్యమానికి సిద్ధమవుతామని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తొగరు రమేష్ అన్నారు, కెసిఆర్ పై సిట్ దర్యాప్తును నిరసిస్తూ బిఆర్ఎస్ రాష్ట్ర కమిటీ ఆదివారం రాష్ట్రవ్యాప్త ఆందోళనకు పిలుపునివ్వగా మండల వ్యాప్తంగా గ్రామాలలో పార్టీ శ్రేణులు నల్లబ్యాడ్జీలు ధరించి రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం కార్యక్రమాలు నిర్వహించారు. మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేస్తుండగా అడ్డుకున్న పోలీసులు, పార్టీ ముఖ్య నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు, దీంతో పార్టీ కార్యకర్తలు నిరసనకు దిగి పోలీస్ స్టేషన్ ఎదుట బైఠాయించి ధర్నాకుదిగారు, ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తొగరు రమేష్ మాట్లాడుతూ ఫోన్ ట్రాపింగ్ కేసు పేరుతో మున్సిపల్ ఎన్నికల ముందు సిట్ విచారణకు హాజరు కావాలని కెసిఆర్ పై రేవంత్ రెడ్డి ప్రభుత్వంకుట్రపూరితమైనటువంటి కేసులు నమోదు చేస్తూ దర్యాప్తు పేరుతో కెసిఆర్ ప్రతిష్టని తగ్గించేందుకు ప్రయత్నిస్తుందన్నారు, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి పది సంవత్సరాల కాలంలో రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి దిశలో నడిపించిన తెలంగాణ జాతిపిత కెసిఆర్ పట్ల రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనుసరిస్తున్న కుట్రపూరితమైన దుశ్చర్యలు తక్షణమే వెనక్కు తీసుకోవాలని లేని ఎడల రాష్ట్ర ప్రజలే రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సుంకరి అజయ్ కుమార్,మాజీ పిఏసిఎస్ చైర్మన్లు కందిబండ సత్యనారాయణ, తొగరు సీతారాములు, రాంరెడ్డి, సర్పంచులు సురేందర్ రెడ్డి, మొగిలిచర్ల సత్యనారాయణ, బుసి వెంకటేశ్వర్లు, ఉడుం కృష్ణ,ఎల్పి రామయ్య, పొనుగోటి రంగా, దొంగరి శ్రీను, జితేందర్ రెడ్డి, బిఆర్ఎస్ మహిళా విభాగం నేత రాణి,తదితరులు పాల్గొన్నారు.



## క్యాన్సర్ భాధితుడికి ఆర్థికసాయం అందించిన సర్పంచ్ సుధాకర్



**నేరడుగొమ్ము,మేజర్ న్యూస్:** నేరడుగొమ్ము గ్రామపంచాయతీలోని కలకొండ తండాకు చెందిన రామావత్ బోడి - శంకర్ ల కుమారుడు రాజేందర్ (22) పేగు క్యాన్సర్ వ్యాధితో పోరాడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్ సూచన మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లోకసాని కృష్ణయ్యతో కలిసి వారి తండాలోని నివాసానికి చేరుకొని బాధిత కుటుంబానికి ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయంగా 5000రూపాయలు అందించిన సర్పంచ్ పులికంటి సుధాకర్. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తూ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కి ఈ విషయాన్ని చేరవేసి మరింత సహాయం అందేలా చేస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.ఈ కార్యక్రమంలో నేరడుగొమ్ము గ్రామ ఉపసర్పంచ్ ఎలిజర్ల శ్రీను, మాజీ ఎంపీటీసి గిరి యాదయ్య గౌడ్,10వ వార్డు సభ్యులు బోడ్యా నాయక్,మోహన్ నాయక్, నాగటి హరీష్,కేతావత్ హేమ్లా,కొత్త ప్రదీప్,వాసు, తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్‌పై సిట్ విచారణకు నిరసనగా సీఎం దిష్టిబొమ్మ దగ్ధం

తిరుమలగిరి (సాగర్) మేజర్ న్యూస్:తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పైఫోన్‌ట్యాపింగ్ పేరుతొ అక్రమ కేసులు పెట్టినందుకు, సిట్ విచారణ ను అక్రమ పద్దతిలో చేస్తునందుకు నిరసనగా తిరుమలగిరి మండల కేంద్రంలో,మండల పార్టీ ఆధ్వర్యంలో,సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసే సందర్భంలొ పోలీస్ లకు, బిఆర్ఎస్ కార్యకర్తల నడుమ ఉద్రిక్తత నెలకొంది. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు పిడిగం నాగయ్య ముదిరాజ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం,తన ప్రాణాన్ని ప్రణంగా పెట్టి, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిపెట్టి,గత పది ఏళ్లలో తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపి, రాష్ట్రాన్ని దేశంలో నెంబర్ వన్‌గా నిలిపిన ఘనత కెసిఆర్‌దని తెలిపారు. కేసీఆర్‌పై సిట్ విచారణ పేరు తో అక్రమ కేసులు పెట్టి,పెద్దాయనను మానసికంగా, శారీరికంగా సిట్ విచారణతో రేవంత్ రెడ్డి పోలీస్ లను ఉసిగొల్పి , పైశాచిక ఆనందం పొందుతున్నాడని,రాష్ట్రము లో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నా కుంభకోణాలు ఒక్కొకటి బయట పెడుతుంటే ప్రజల దృష్టి మల్లించడానికే కెసిఆర్ ను, విచారణ పేరుతో వేధింపులకు గురిచేస్తున్నారని,ఇలాంటి మూర్ఖపు పనులు మానుకొని ఇచ్చిన హామీలు నెరవేర్చలి అని , ఇంకా నీ వక్ర బుద్ది మార్చుకోకపోతే,తెలంగాణ ప్రజలు రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీకి,వచ్చే ఎన్నికలలో తగిన బుద్ధి చెప్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలోజిల్లా నాయకులు కేతావత్ బిక్ష నాయక్, మండల ఉపాధ్యక్షుడు చవ్వ నాసర్ రెడ్డి,ఎల్లాపురం సర్పంచ్ రావులపాటి రాజు,మాజీ సర్పంచ్ పురుషోత్తం, చెన్నబోయిన లక్ష్మయ్య,ఇరిగి రవి, వల్ల పు ఎల్లయ్య,దుబ్బ కోటేష్,శాగం కోటిరెడ్డి, వనమాలు, బత్తుల అబ్బయ్య, జూపల్లి గోపి, నర్సింగ్ వెంకన్న,సపావత్ చందు నాయక్, నాయకులు అభిమానులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం



**భూధాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:** భువనగిరి నియోజకవర్గం ఇంచార్జ్ మాజి శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి ఆదేశానుసారంగా పోచంపల్లి మున్సిపల్ ఎన్నికల సమన్వయకర్త నంద్యాల దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలని నిలబెట్టుకోలేక అక్రమ కేసులతో కెసిఆర్ , కేటీఆర్ ,హరీష్ రావు , సంతోష్ కుమార్ ని ఫోన్‌టాపింగ్ కేసులో విచారణపేరుతో వేధింపులకు గురి చేసినందుకుగాను నిరసనగా ఆదివారము బిఆర్ఎస్ మండల ,పట్టణ శాఖ ఆధ్వ ర్యంలో భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని నేతాజీ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు .అనంతరం సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మని దహనం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాదుగుల ప్రభాకర్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి కోట పుష్పలత మల్లారెడ్డి,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి,మండల పార్టీ అధ్యక్షుడు పాటీ సుధాకర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు సీత వెంకటేశం, పిఏసిఎస్ చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి,రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు రావుల శేఖర్ రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చిలువేరు బాలనరసింహ , పట్టణ ప్రధాన కార్యదర్శి గునిగంటి మల్లేష్ గౌడ్, నాయకులు బత్తుల శ్రీశైలం గౌడ్, ముత్యాల మహిపాల్ రెడ్డి, జినుకల యాదగిరి ,తంతరపల్లి వెంకటేష్ ,జల్ది నరసింహ ,చేరాల నరసింహ , చింత కింది కిరణ్ ,సీత శ్రవణ్,వేముల సుమన్ గౌడ్,కొమ్ము శ్యామ్, కల్యారి శ్రీకాంత్ , నోముల ఉపేందర్ రెడ్డి , భీమగోని శ్రీకాంత్ , కార్యకర్తలు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

**హుజూర్నగర్ టౌన్, మేజర్ న్యూస్:** హుజూర్నగర్ పట్టణంలో ఆదివారం ఐఎన్‌టీయూసీ, ఏఐటీయూసీ, సీఐటీయూ, టీఎన్‌టీయూసీ, టిఆర్ఎస్ టు యు తదితర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఐఎన్‌టియుసి నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురవయ్య అధ్యక్షతన సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక వర్గం హక్కులను కాలరాస్తూ కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తోందని తీవ్రంగా విమర్శించారు. లేబర్ కోడ్స్ పేరుతో కార్మికులకు ఉన్న హక్కులను హరిస్తూ, ఉద్యోగ భద్రతను దెబ్బ తీస్తూ, వేతనాలు తగ్గించే ప్రయత్నం చేస్తోందని తెలిపారు. అలాగే గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్)ను నిర్వీర్యం చేయడం, నిధులు తగ్గించడం ద్వారా గ్రామీణ కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపించారు. దేశవ్యాప్తంగా నిరుద్యోగం పెరుగుతుండటం, ధరల పెరుగుదలతో కార్మికులు తీవ్ర ఆర్థిక భారాన్ని మోస్తుండగా కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ వర్గాలకు అనుకూలంగా విధానాలు చేపడుతోందని అన్నారు. వెంటనే లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని, జీ రామ్ జీ స్కీం సహా కార్మిక వ్యతిరేక నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఫిబ్రవరి 12న జరిగే సార్వత్రిక సమ్మెలో కార్మికులు, ఉద్యోగులు, గ్రామీణ కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ముఖ్య నాయకులు చిట్యాల అమర్నాథ్ రెడ్డి, జడ శ్రీనివాస్,శీతల రోషపతి, . ఐ ఎన్ టి యు సి నాయకులు ముక్కంటి, రాజు, సావిత్రి,జానయ్య, వీరబాబు, వెంకన్న, రవీందర్, ఏఐటీయూసీ నాయకులు వెంకటేశ్వర్లు, రాంమూర్తి. సిఐటియు నాయకులు, మల్లయ్య, పద్మ, నాగేశ్వరరావు, పర్వతాలు, అంజయ్య. టిఆర్ఎస్కెవి నాయకులు చలవాది సైదులు. టి ఎన్ టి యు సి నాయకులు గుండేబోయిన వెంకన్న తదితరులు పాల్గొన్నారు.




## ఉచిత పశు వైద్య శిబిరం



**నార్కెట్ పల్లి, మేజర్ న్యూస్:** నార్కట్ పల్లి మండలం షా పల్లి గ్రామంలో పశు వర్ధక శాఖ నార్కట్ పల్లి పశు వైద్య అధికారి ఆంబోతు రవి నాయక్, అమ్మనబోలు డాక్టర్ భార్గవ్ సంతోష్,ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించి ఆవులు గేదలుకు ఉచితంగా గర్భవ చికిత్స దూడలకు నటల మందు నివారణ మందులు గొర్రెల కు మేకలకు ఇవ్వటాశీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో షా పెల్లి సర్పంచ్ ఏర్పుల మంజుల సాయి. ఉప సర్పంచ్ గోలి సాగర్ రెడ్డి, తొండ్లాయి విఎల్‌ఏ యాదయ్య, ఎల్ ఎస్ ఏ రియాజు, మైత్రి సూపర్వైజర్ బండ సాయి, అంజి, గోపాల మిత్రులు సెలకంటి రమేష్, సెలకంటి భాస్కర్, వెంకన్న, సత్యనారాయణ, షా పెల్లిగ్రామస్తులు నరేష్, రామలింగయ్య, స్వామి,సాయి రెడ్డి, వెంకట్ రెడ్డి, గణేష్, రామ్ రెడ్డి, సత్తయ్య, పాపయ్య, సత్తయ్య పాల్గొన్నారు.

## ఐక్యంగా ఉండి సమస్యలు పరిష్కరించుకోవాలి

**సూర్యాపేట టౌన్, మేజర్ న్యూస్:** సూర్యాపేట టైర్స్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులంతా ఐక్యంగా ఉండి మన సమస్యలను పరిష్కరించుకుందామని అధ్యక్షులు పెద్ది బాలక్రిష్ణ అన్నారు. ఆదివారం స్థానిక జనగాం క్రాస్ రోడ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో సూర్యాపేట టైర్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అసోసియేషన్ అధ్యక్షులుగా పెద్ది బాలక్రిష్ణగౌడ్, కార్యదర్శిగా ఎస్.కె. బాబా, గౌరవ సలహాదారులుగా డేవిడ్ భాయ్, పాషాబాయ్, అన్వర్, షంషోద్దీన్, కోశాధికారిగా సిహెచ్.వెంకటేష్, ఉపాధ్యక్షులుగా జి. నాగయ్య, ఎన్.యల్లయ్య, ఎస్.కె.సుబానీ, ఫరీద్, వి.లింగయ్య, జె. నాగరాజు, వి.సైదులు, బి.సైదులు, సిహెచ్. జగదీష్లను ఎన్నుకున్నారు. అందరం కలసికట్టుగా ఉండి ఆటోనగర్ లో ప్లాట్ల కోసం సమిష్టిగా పోరాడాలని తీర్మాణిం చారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన గాలి మిషన్ యజమానులు, వర్కర్లు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీ ధర్నా..రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం..



**విశ్వంభర, గరిడేపల్లి:** తెలంగాణ బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ కి, కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న సిట్ నోటీసులకు నిరసనగా.. రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు., గరిడేపల్లి మండల కేంద్రం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన వ్యక్తం చేశారుబీఆర్ఎస్ పార్టీ హుజూర్నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి హుజూర్నగర్ మున్సిపాలిటీ ఎన్నికల ఇంచార్జి కంచర్ల కృష్ణారెడ్డి , నేరేడుచర్ల మున్సిపాలిటీ ఎన్నికల ఇంచార్జి రేగట్టే మల్లికార్జున్ రెడ్డి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు హాజరై ప్రధాన రహదారిపై నల్ల కండువాలతో నిరసన వ్యక్తం చేస్తూ ఉద్యమ నాయకుడు బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు కు ఫోన్ ట్రైపింగ్ కేసులో సిట్ నోటీసులు ఇవ్వడంపై నిరసన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గుగులోత్ కృష్ణ నాయక్ వెంకటరమణ రెడ్డి నాగిరెడ్డి రామ్ సైదులు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారుతెలంగాణ సాధకుడు, ఉద్యమ నాయకుడు, ప్రధాన ప్రతిపక్ష నేత, మన బీఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుఫోన్ ట్యాపింగ్ కేసు సిట్ విచారణ నోటీసులు అనే పేరుతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ, రాజ్యాంగ విలువలను కాలరాస్తూ రేవంత్ ప్రభుత్వం సాగిస్తున్న అరాచక, నియంతృత్వ నిరసన కార్యక్రమాల లో బీఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, గ్రామ సర్పంచులుమాజీ ఎంపీపీలు,జెడ్పిటిసిలు ,ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, మండల ముఖ్య నాయకులు, మాజీ సింగిల్ విండో చైర్మన్లు, డైరెక్టర్లు, స్థానిక నాయకులు కార్యకర్తలు,అభిమానులు భారీ ఎత్తున హాజరయ్యారుఈ కార్యక్రమంలో.. గుగులోతు కృష్ణ నాయక్, కడియం వెంకట్ రెడ్డి వీరంరెడ్డి శంబీరెడ్డి, గుత్తికొండ ప్రమీల వెంకటరమణారెడ్డి, కీత జ్యోతి రామారావు, మాశెట్టి శ్రీహరి, బొలిశెట్టి సుధీర్, రామ్ సైదులు, బొల్లంపల్లి రామనాథం కీతవారిగూడెం సర్పంచ్, బచ్చలకూరి శ్రీనివాస్ కల్మలచెరువు సర్పంచ్, నక్కెరకంటి నాగరాజు కొత్తగూడెం సర్పంచ్, బెక్కం విజయ్, కడియం చిన్న వెంకటరెడ్డి కుసుమ శ్రీనివాస్ రెడ్డి , కుకునూరు అంజయ్య గారు , మండవ నాగేశ్వరరావు, పెండెం వీరయ్య గౌడ్ , షేక్ దస్తగిరి, పిడమర్తి అంజి,కర్నాటి నాగిరెడ్డి, గాలి రామకృష్ణ, మీసాల వెంకన్న,పెండెం వెంకటరాములు, బాణోవత్ వెంకటేశ్వర్లు, ప్రధాని సైదులు, పిల్లి అంజయ్య, గుగులోతు రాంబాబు, ముంగి అచ్చయ, దొంతగాని రాంబాబు, కొత్త సతీష్ రెడ్డి, వీరంరెడ్డి అంజిరెడ్డి, గుగులోతు నరేందర్ పాల్గొన్నారు.

## సమ్మెలో కార్మికులంతా పాల్గొని జయప్రదం చేయాలి



**మునగాల, మేజర్ న్యూస్ :** ఈనెల 12న దేశవ్యాప్తంగా జరుగు సార్వత్రిక సమ్మెలో కార్మికులంతా పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం కార్మికులకు పిలుపు నిచ్చారు. ఆదివారం భవన నిర్మాణ కార్మిక సంఘం (బి సి డబ్ల్యూ ) సిఐటియు అనుబంధ సంఘం మండల కమిటీ సమావేశం షేక్ దస్తగిరి అధ్యక్షతన జరిగినది ఈ సమావేశంలో సిఐటియు సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసి 4 లేబర్ కోడ్స్ ను తెచ్చింది ఈ లేబర్ కోడ్స్ పూర్తిస్థాయిలో అమలు అయితే కార్మికులు తమ హక్కులను కోల్పోతారని అన్నారు. భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు వెల్ఫేర్ బోర్డు నిధులను కార్మికుల సంక్షేమం కొరకు ఖర్చు చేయాలని పెండింగ్ క్లైముల కు నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో (బీసీ డబ్ల్యూ ) భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు కోల ఆంజనేయులు, మండల అధ్యక్షులు షేక్ దస్తగిరి, కార్యదర్శి అల్లి నాగరాజు, షేక్ పాషా మేస్త్రి, షేక్ సైదా, మండల కమిటీ సభ్యులు జీ కనకయ్య, ఎస్ వీరబాబు, నరసయ్య ఉపేందర్,కాజా మీరా, పగిళ్ల సైదులు, చిన్న శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పాలకీడులో బిఆర్ఎస్ నాయకుల నిరసనలు



పాలకీడు, మేజర్ న్యూస్ః తెలంగాణ రాష్ట్ర సాధకుడు, తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పై రేవంత్ ప్రభుత్వం సీట్ నోటీసులు ఇవ్వడాన్ని ఖండిస్తూ... స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు, మాజీ మంత్రివర్యులు జగదీశ్ రెడ్డి, మరియు హుజూర్నగర్ ఇన్చార్జి వంటెద్దు నరసింహారెడ్డి. పిలుపుమేరకు... పాలకీడు మండల కేంద్రంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కిష్టి పార్టీ అంజిరెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టడం జరిగింది. ఇట్టి కార్యక్రమని ఉద్దేశించి మాట్లాడుతూ...సీఎం రేవంత్ కు పాలన చేతకాక ప్రజల దృష్టిని మళ్లించేందుకు కుట్ర పూరితంగా తెలంగాణ అభివృద్ధి ప్రదాత కెసిఆర్ కి నోటీసులు ఇవ్వడం దారుణమని, ఇట్టి చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడితే బిఆర్ఎస్ కార్యకర్తలు ఊరుకోరని రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి నేతలు, మాజీ ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, మండల కమిటీల నాయకులు, అన్ని గ్రామాల పార్టీ అధ్యక్షులు, గ్రామ కమిటీల నాయకులు, యూత్ నాయకులు, మహిళా నేతలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన.. సీఎం దిష్టిబొమ్మ దగ్ధం



**రామన్నపేట,మేజర్ న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లారామన్నపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర సాధకుడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ని సిట్ విచారణకు ప్రభుత్వం పిలవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని రాజకీయ కక్షతో విచారణ పేరుతో వేధించడం తగదని కెసిఆర్ ప్రతిష్టను దెబ్బతీయాలని ఉద్దేశంతో ఈ సీట్ విచారణ చేస్తున్నారని టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసి ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బందెల రాములు, వివిధ గ్రామాల సర్పంచులు కునూరు సాయికుమార్ గౌడ్, పులిపలుపుల వీరస్వామి, మాజీ ఎంపీటీసీలు వేమవరం సుధీర్ బాబు, పున్న వెంకటేశం, ఎండి ఆమీర్, జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం, బద్దుల రమేష్ ,ఎస్.కె చాంద్, పట్టణ కార్యదర్శి జాడ సంతోష్, యువజన విభాగం మండల అధ్యక్షుడు బత్తుల వెంకన్న ,జనం పెల్లి ఉపసర్పంచ్ చొప్పరి నరసింహ, నాయకులు మిరియాల మల్లేశం, గంగుల రాఘవరెడ్డి, నక్క నరేందర్ ,నల్ల సైదులు, నక్క రాములు ,బొడ్డుపల్లి రాజు, మధ్య పూరి ఐలయ్య, మేకల రాములు, ఆవుల శ్రీధర్, జాల అమరేందర్, రెడ్డి, నక్క రాంనర్సయ్య ,మాంద్ర ఉపేందర్ ,నోముల గణేష్ ,కల్లూరి నరేష్ ,గట్టు శేఖర్ ,వంగాల సాయికుమార్, కొసని అంజయ్య, ఏసబోయిన బిక్షం, ఎర్రబోయిన గోపాల్ కోనేటి యాదయ్య, ఎర్రబోయిన సత్తయ్య, తదితరులు పాల్గొనడం జరిగింది.

## సిట్ పేరుతో రాజకీయ వేధింపులు



**చింతలపాలెం, మేజర్ న్యూస్:** చింతలపాలెం మండల కేంద్రంలో మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) పై కాంగ్రెస్ ప్రభుత్వం కక్షసాధింపుతో సిట్ ఏర్పాటు చేసి నోటీసుల పేరిట ఇబ్బందులు పెడుతున్నదని ఆరోపిస్తూ ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, పాలన చేతకాక కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయలేక ఆరు గ్యారంటీ స్కీములను పక్కన పెట్టిందని, సింగరేణి బొగ్గు స్కాంలో రూ.6 వేల కోట్ల అవినీతి జరిగిందన్న ఆరోపణల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు కేసీఆర్‌పై అక్రమ కేసులు బనాయిస్తున్నదని విమర్శించారు. రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో రాజకీయ లబ్ధి పొందడానికే ఈ చర్యలని పేర్కొంటూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు.ఈ ధర్నాలో మండల బీఆర్ఎస్ అధ్యక్షులు మధిర సత్యనారాయణ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు మోర్తాల వెంకట్ రెడ్డి, చింతలపాలెం సర్పంచ్ కందుల రామకోటిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పోల్నేడి శ్రీనివాసరావు, మండల యూత్ అధ్యక్షులు గుజ్జుల నరసింహారెడ్డితో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సంక్షేమ పథకాలే మమ్మల్ని గెలిపిస్తాయి



**సూర్యాపేట టౌన్, మేజర్ న్యూస్ః** కాంగ్రెస్ సంక్షేమ పథకాలే 38 వ వార్డులో కౌన్సిలర్ గా అత్యధిక మెజార్టీతో గెలిపిస్తాయని 38 వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి వై ఎల్ ఎన్ గౌడ్ అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రం 38 వార్డులో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వల్ల ప్రజల్లో విశ్వాసం పెరిగిందని అన్నారు.ఆ పథకాలను విశ్వసించిన ప్రజలు తమకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంతటి పాపయ్య, చికూరి శ్రీనివాస్, అబ్దుల్ రహీం, యుగేందర్, నరసింహ చారి, తదితరులు పాల్గొన్నారు.

## నవీన్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు




**నార్కెట్ పల్లి, మేజర్ న్యూస్ :** మహాత్మా గాంధీ యూనివర్సిటీ మెయిన్ గేట్ వద్ద బిఆర్ఎస్వి అధ్యక్షులు నవీన్ ను నార్కట్ పల్లి పోలీసులు యూనివర్సిటీ మెయిన్ గేట్ వద్ద అదుపులోకి తీసుకున్నారు.అనంతరం యూనివర్సిటీ అధ్యక్షులు నవీన్ మాటాడుతూ బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తున్న రాజకీయ వేధింపులకు వ్యతిరేకంగా శాంతియుతంగా నిరసన తెలుపుతున్న సమయంలో ఈ అరెస్టులు జరగడం ప్రజాస్వామ్యానికి మచ్చప్రశ్నించే హక్కు విద్యార్థుల హక్కు దాన్ని అణచివేయడం ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనంయూనివర్సిటీ ప్రాంగణంలో శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులను అరెస్టు చేయడం ద్వారా ప్రభుత్వం తన భయాన్ని బయటపెట్టుకుంది అని ఆయన అన్నారు నిరసనలంటే ఇంత భయమా రేవంత్ రెడ్డి గారు ప్రశ్నించడం నేరమా విద్యార్థి స్వరాన్ని అణచలేరు పోరాటం కొనసాగుతుంది అని ఆయన అన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆర్థిక సహాయం



బొమ్మలరామారం, మేజర్ న్యూస్:చిన్ననాటి కాలంలో వారితో పాటు చదువుకున్న మిత్రుడు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి తోటి పూర్వ విద్యార్థులు ఆదివారం ఆర్థిక సహాయం అందజేశారు. బొమ్మలరామారం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1987 సంవత్సరంలో వారితోపాటు విద్యను అభ్యసించిన కన్నెబోయిన శ్రీనివాస్ అనారోగ్యంతో మృతి చెందాడు.మిత్రులందరూ.25 వేలు వారి కుటుంబా నికి ఆర్థిక సహాయం అందజేశారు.కార్యక్రమంలో మిత్రులు పాల్గొన్నారు.

# సిట్ నోటీసులు కేసీఆర్‌ను ఏమి చేయలేవు

**సూర్యాపేట టౌన్, మేజర్ న్యూస్‌:** సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణకు బీఆర్ఎస్ అధినేత కె. చంద్రశేఖర్ రావు (కెసిఆర్)కు నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ ఆదివారం తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నల్ల జెండాలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీమంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఇచ్చిన ఆదేశాల మేరకు మాజీ ఎంపీ, బిఆర్ఎస్ పార్టీ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు బడుగుల లింగయ్య యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ పెరుమళ్ళ అన్నపూర్ణ శ్రీనివాసులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఇంతవరకు అమలు చేయలేదని అన్నారు. తులం బంగారం, మహాలక్ష్మి పథకం రైతు బీమా, కరెంటు కోత ఇలా ఏ హామీని కూడా అమలు చేయకుండా కాలం గడుపుతుందని అన్నారు. కేసీఆర్‌ను రాజకీయంగా వేధించేందుకే సిట్ నోటీసులిచ్చారని ఆరోపించారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రజలే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తారు అని అన్నారు. పోలీసులు 65 ఏండ్లు దాటిన వ్యక్తులందరినీ ఇంటి వద్దనే



విచారించాలి కానీ దానిని అతిక్రమిస్తున్నారని అన్నారు. మీరెన్ని వేధింపులకు పాల్పడుతున్నారో ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీలోకి భారీ చేరికలు



**కోదాడ, మేజర్ న్యూస్‌:** కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని 27వ వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ ఖాజా షరీఫ్ మరియు మహమ్మద్ ఖాలిద్ ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు ఆ పార్టీకి రాజీనామా చేసి ఆదివారం కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు నయీం, షేక్ అబ్బు, మహమ్మద్ శాకీర్, పిట్టల భాగ్యమ్మ, అలీం పాల్గొన్నారు.

**కెసిఆర్ సిట్ విచారణ పట్ల నిరసన..**

తెలంగాణ రాష్ట్ర సాధకుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను రాష్ట్ర ప్రభుత్వం కక్ష సాధింపు పూనుకున్నదని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ విమర్శించారు. కెసిఆర్ ను సిట్ విచారణ చేయడం పట్ల కోదాడ పట్టణంలో మల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో మూతికి నల్ల రిబ్బనులు కట్టుకొని నిరసన తెలుపుతూ బైక్ ర్యాలీ నిర్వహించారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



**గుర్రంపోడ్, మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుపై ప్రభుత్వం అనుసరిస్తున్న రాజకీయ కక్షసాధింపు చర్యలను నిరసిస్తూ ఆదివారం గుర్రంపోడు మండల కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు ఉవ్వెత్తున నిరసన చేపట్టారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, మండల పార్టీ అధ్యక్షుడు నాగులవంచ తిరుపతిరావు ఆధ్వర్యంలో నల్లగొండ – దేవరకొండ ప్రధాన రహదారిపై భారీ రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా రహదారిపై బైఠాయించిన నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో హోరెత్తించారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. రాస్తారోకోతో కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోవడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని నిరసనకారులకు సర్దిచెప్పారు. అక్రమ కేసులు బనాయించడం ఆపాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ శ్రేణులు నిరసన విరమించాయి. ఈ సందర్భంగా తిరుపతిరావు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధకుడు కేసీఆర్‌ను రాజకీయంగా వేధించేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ కేసులతో ఇబ్బందులకు గురిచేస్తోందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, తెలంగాణ ఉద్యమ నాయకులు, కార్యకర్తలు మరియు కేసీఆర్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సిట్ విచారణ పేరుతో కేసీఆర్‌ను పిలవడం దుర్మార్గం



చింతపల్లి, మేజర్ న్యూస్‌: ఫోన్ టాపింగ్ కేసులో సిట్ విచారణ పేరుతో అధికారులు తెలంగాణ జాతిపిత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను పిలవడం కాంగ్రెస్ ప్రభుత్వ దివాళ కోరుతామని మాజీ ఎమ్మెల్యే ,నల్గొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రమావత్. రవీంద్ర కుమార్ అన్నారు. ఈరోజు ఆదివారం మాల్ సాగర్ హైవేపై ర్యాలీ నిర్వహించి ప్రభుత్వ వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి .రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను బిఆర్ఎస్ నాయకులు దహనం చేశారు. బిఆర్ఎస్ నాయకులు బి.పులి రాజ్ గౌడ్, మల్లోజు జగన్, గ్యార.పోశయ్య, గోపి ,నిరంజన్, జిట్ట .జగన్ ,రాము, కంకణాల రాజు. , రామకృష్ణ, నరసింహ చారి కొడుదూటి. లక్ష్మణ్, రాంప్రసాద్, ఓంకార్ ,గడ్డం. శేఖర్,, దేవుడు, జగదీష్, అన్వర్, శంకర్, పులి ఉన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



**చింతపల్లి, మేజర్ న్యూస్:** చింతపల్లి మండలం మాల్ లో ఉన్న బ్లూమ్ చిల్డ్రన్స్ పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తరగతి గదుల్లో తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. ఈ కార్యక్రమం ద్వారా ఉపాధ్యాయులు విద్యాబోధనలో ఎంత కష్టపడుతున్నారో తెలుసుకున్నామని విద్యార్థులు తెలిపారు. గురువుల మాటలను అనుసరిస్తే జీవిత లక్ష్యాలను సులభంగా సాధించవచ్చని వారు అభిప్రాయపడ్డారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ అండ్ కరస్పాండెంట్ మన్సూర్ ఖాన్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి పాఠశాలకు పేరు తేవాలని ఆయన సూచించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొన్నది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఎండి. మన్సూర్ ఖాన్, ఉపాధ్యాయులు సుధాకర్, శేఖర్, చంద్రశేఖర్ , తోటి ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గౌడ సంక్షేమ సంఘం ఎన్నిక



**గరిడేపల్లి, మేజర్ న్యూస్‌:** తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం గరిడేపల్లి మండల అధ్యక్షుడుగా కీతవారిగూడెం గ్రామానికి చెందిన పొలంపల్లి అనందు బాబును,ప్రధానకార్యదర్శి గా పోనోగొడు గ్రామానికి చెందిన చామకూరి అంజయ్య ను ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండాల మల్లేష్ గౌడ్ ఆదివారం గరిడేపల్లి మండలంలో జరగగా నియోజకవర్గ అధ్యక్షుడు జెనిగల శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన జరిగిన జనరల్ బాడి సమావేశంలో నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం గీత కార్మికుల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తున్నదని, రాబోవు కాలంలో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని అన్ని మండ, గ్రామ కమిటీలు ఏర్పాటు పూర్తి చేయాలని ఈ సందర్భముగా సంఘం నాయకులకు , కార్యకర్తలకు తెలియజేసారు. యింకా ఈ కార్యక్రమంలో సంఘం సూర్యాపేట జిల్లా జనరల్ సెక్రటరీ గుండు రాంబాబు గౌడ్, సర్పంచి బొల్లాపల్లి రామనాథం గౌడ్,గీత కార్మిక సంఘం అధ్యక్షుడు చెనగాని పురుషోత్తం గౌడ్, సంఘం సభ్యులు, నర్సింగ్ రవి, గుండు సైదులు, గుండు రమేష్ గౌ డ్, కొండా వీరబాబు, దొంతగాని అంజయ్య, అమరగాని లక్ష్మణ్ పాల్గొన్నారు.

## అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తా.. గెలిపించండి



**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:** భూదాన్ పోచంపల్లి మున్సిపల్ 13వ వార్డు అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని తనను ఆశీర్వదించి గెలిపించాలని 13వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సూరపల్లి రాధిక రమేష్ అన్నారు. ఆదివారము సూర్య మండల ప్రతినిధితో ఆయన మాట్లాడుతూ గత మున్సిపల్ ఎన్నికలలో పోటీ చేసి స్వల్ప మెజారిటీతో ఓడిపోయానని ఇప్పుడు తనను ఆశీర్వదించి ఒక్క అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. వార్డు అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు. పట్టణాలు గ్రామాలు కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అభివృద్ధి చెందుతున్నాయని, అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజా పాలనను అందిస్తుందని అన్నారు. పోచంపల్లి మున్సిపాలిటీకి అనేక నిధులను కేటాయించి పోచంపల్లి మున్సిపాలిటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తుందన్నారు. 13వ వార్డులో మౌలిక వసతులు సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను చేసేందుకు కృషి చేస్తానన్నారు. వార్డు లోని ప్రజల సంక్షేమానికి కృషి చేస్తానన్నారు. తనకు ఒక్క అవకాశం ఇచ్చి కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు.

## బిఆర్ఎస్ నిరసన



**నేరడుగొమ్ము,మేజర్ న్యూస్:** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు కేసిఆర్ ని సిట్ విచారణకు పిలిచినందుకు నిరసనగా నేరడుగొమ్ము మండల కేంద్రంలో మాజీ పిఏసిఎస్ చైర్మన్ ముక్కమల్ల బాలయ్య, బిఆర్ఎస్ మండల కార్యదర్శి కేతావత్ రవీందర్ నాయక్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రభుత్వ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం మాజీ సీఎం కేసీఆర్ మీద రాజకీయ కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని, మానుకోకపోతే నిరసనలు ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ యొక్క కార్యక్రమంలో మాజీ పిఏసిఎస్ చైర్మన్ ముక్కమల్ల బాలయ్య, బిఆర్ఎస్ మండల కార్యదర్శి కేతావత్ రవీందర్ నాయక్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కోట్ల వెంకయ్య,కోట్ల కృష్ణ, ఆరేకంటి విజయ్, ముక్కమల్ల అం జి, ముక్కమల్ల వెంకటయ్య, సైదయ్య,నార్య,ముత్యాలు,బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేసీఆర్‌కు నోటీసులివ్వడం శోచనీయం

**-రాజకీయ కక్ష సాధింపునకు పరాకాష్ట**

**- మున్సిపల్ ఎన్నికల్లో ఓటమి భయంతోనే కేసీఆర్‌కు నోటీసులు**

**- బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్**

తిరుమలగిరి మేజర్ న్యూస్:- తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, తెలంగాణ జాతిపిత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు సీఎం రేవంత్ రెడ్డి కక్షపూరితంగానే ఫోన్ టాపింగ్ కేసు విచారణ పేరిట నోటీసులు ఇవ్వడం దుర్మార్గమని, ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామని తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ నాయకులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ అన్నారు. ఆదివారం కెసిఆర్ కు విచారణ పేరుతో సిట్ నోటీసులు ఇవ్వడంను వ్యతిరేకిస్తూ తిరుమలగిరి చౌరస్తాలో మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు తో కలిసి భారీ బైక్‌ర్యాలీ నిర్వహించారు. అనంతరం బిఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇది దిక్కుమాలిన చర్య అని, ఫోన్ టాపింగ్ పై ఎవరు ఫిర్యాదు చేయకుండా కేస్ ఎలా నమోదయిందని ప్రశ్నించారు. రాజకీయ కక్షపురితంగానే కేటీఆర్,హరీష్ రావు,సంతోష్ రావు, కెసిఆర్ లను ఫోన్ టాపింగ్ కేసులో విచారణ పేరుతో నోటీసులు ఇచ్చి సీఎం రేవంత్ రెడ్డి రాక్షస ఆనందం పొందుతున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేకనే ఇలాంటి కుట్రలకు తెరలేపిందని రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. రాష్ట్రంలో ఎన్నికల ముందు రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి చర్యలకు పాల్పడుతుందని అన్నారు. గతంలో హరీష్ రావు పై పెట్టిన తప్పుడు కేసులను హైకోర్టు,సుప్రీంకోర్టు లను ఆశ్రయిస్తే వాటి ని కొట్టి పారేసిందని అన్నారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో పాలకులు ఘోరంగా విఫలమై డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని తెలిపారు.అవినీతిలో కూరుకుపోయి, కుంభకోణాల మయం అయిన రేవంత్ సర్కార్ దిక్కుతోచని స్థితిలో ఉందని అన్నారు.తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడమే కాక పదేళ్ల తన సుపరిపాలనలో గొప్పగా అభివృద్ధి చేసిన కేసీఆర్ పై చేస్తున్న దుర్మార్గ ప్రచారంలో భాగమే ఈ నోటీసులు అని తెలిపారు.ప్రభుత్వంలోని అన్ని వ్యవస్థలను దుర్వినియోగం చేసి తమ పార్టీ నాయకులపై విచారణల పేరిట దాడులకు దిగడం తీవ్ర ఆక్షేపణీయం అని అన్నారు.నాలుగు కోట్ల ప్రజల అభిమాన నాయకులు కేసీఆర్ పై చేస్తున్న నిందారోపణలకు ప్రజలే సరైన సమయంలో సమాధానం చెబుతారు అని తెలిపారు.నోటీసులు, విచారణల పేరుతో ఎన్ని ఇబ్బందులు పెట్టినా ఇచ్చిన



హామీలు అమలయ్యే వరకు బీఆర్ఎస్ శ్రేణుల పోరాటం ఆగదు అని హెచ్చరించారు. ఎన్ని కుట్రలు, డైవర్షన్లు చేసినా ప్రభుత్వ అవినీతి, కుంభకోణాలపై తమ ఉద్యమం కొనసాగుతూనే ఉంటుందని అన్నారు. తిరుమలగిరి మున్సిపాలిటీ పై బిఆర్ఎస్ జెండా ఎగురుతుందని ధీమా వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ ప్రజలు ఓటు ద్వారా కాంగ్రెస్ పార్టీకి సీఎం రేవంత్ రెడ్డికి తగిన బుద్ధి చెబుతారని అన్నారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో 15 వార్డులకు కౌన్సిలర్ అభ్యర్థులను, చైర్మన్ అభ్యర్థిగా సంకెపల్లి రఘునందన్ రెడ్డిని ఒకేసారిగా ప్రకటించామని, కాంగ్రెస్ పార్టీ మాత్రం వార్డు అభ్యర్థులను, చైర్మన్ అభ్యర్థులను ప్రకటించడంలో అయోమయంలో ఉన్నారని అన్నారు. తిరుమలగిరి మున్సిపాలిటిలో బిఆర్ఎస్ హయంలోనే అభివృద్ధి జరిగిందని, గడిచిన రెండు సంవత్సరాల్లో స్థానిక ఎమ్మెల్యే ఏం అభివృద్ధి చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నాయకులకు పదవులపై ఉన్న ఆశ, మున్సిపాలిటీ ప్రజలపై లేదని అన్నారు. పదవుల కోసం గ్రూపులుగా కొట్లాడుకుంటున్నారని, చైర్మన్ పదవి తమ అభ్యర్థికే ఇవ్వాలని ఎవరికీ వారు పోటీ పడుతున్నారని అన్నారు. బిఆర్ఎస్ నాయకులు తిరుమలగిరి మున్సిపాలిటీలోని ప్రజలకు కాంగ్రెస్ చేస్తున్న అరాచకాలను, కక్ష సాధింపు చర్యలను, ఇచ్చిన హామీలను ఎందుకు నెరవేర్చడం లేదో అర్థమయ్యేలా వివరించాలని సూచించారు. ఎలాగైనా సరే తిరుమలగిరి మున్సిపాలిటీ బిఆర్ఎస్ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ ఎన్నికల ఇంచార్జ్, తిరుమలగిరి మండల పార్టీ అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్ రెడ్డి, మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్,ఎస్.కె రజాక్, ఉప్పలయ్య, బర్ల వెంకన్న, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మరి శాలివాహన సంఘం నూతన కమిటీ ఎన్నిక



**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:**భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని కుమ్మరి శాలివాహన సంఘం పట్టణ నూతన కమిటీని ఆదివారము మండల కమిటీ సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా వంగూరి పెంటయ్య, అధ్యక్షులుగా వంగూరి సైదులు ,ఉపాధ్యక్షుడు వంగూరి బాలయ్య ,ప్రధాన కార్యదర్శి వంగూరి పాండు ,సహాయ కార్యదర్శి వంగూరి శేఖర్, కోశాధికారి వంగూరి శివశంకర్ ,కార్యవర్గ సభ్యులుగా వంగూరి శ్రీశైలం ,వంగూరి వెంకటేష్ ,వంగూరి ఆంజనేయులు, వంగూరి బాలకృష్ణ,వంగూరి సతీష్ , వంగూరి భానుచందర్,వంగూరి సిద్ధూ, లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘం మండల అధ్యక్షుడు వంగూరి రాజు ,ప్రధాన కార్యదర్శి సిలివేరు బాల నరసింహ ,నాయకులు వంగూరి క్రాంతి కుమార్, వంగూరి రవి ,వంగూరి రాము ,దశరథ , పెద్ద శంకరయ్య, చిన్న శంకరయ్య,ముత్యాలు, సత్తయ్య, రాజు , బాలయ్య నవీన్ ,విజయ్ పాల్గొన్నారు.

## కెసిఆర్‌కు నోటీసులు ఇవ్వడం అప్రజాస్వామికం



మర్రిగూడ, మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వంపై బీఆర్ఎస్ పార్టీ భగ్గుమంది. ఫోన్ టాపింగ్ కేసులో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావును కీలక సూత్రధారిగా భావించిన సిట్ అధికారులు ఆయనకు నోటీసులు జారీ చేయడాని నిరసిస్తూ ఆ పార్టీ శ్రేణులు రాస్తారోకో నిర్వహించారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు శంకర్ యాదవ్, రాష్ట్ర నాయకులు అనంతరాజు గౌడ్, సర్పంచులు వల్లంల సంతోష్ యాదవ్, సీతారాం నాయక్, ఊరిపక్క సరిత నాగేష్, బాలం నరసింహ, మాజీ మార్కెట్ చైర్మన్ జగన్, నల్ల యాదయ్య గౌడ్, బచ్చు రామకృష్ణ, వనమాల మహేష్, శ్రీరామ్ గౌడ్, శేఖర్ గౌడ్, ఆయా గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ శ్రేణుల రాస్తారోకో



**పెన్ పహాడ్,మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ శ్రేణులు మండల పార్టీ అధ్యక్షుడు దొంగరి యుగందర్ ఆధ్వర్యంలో ర్యాలీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుపై ప్రభుత్వం అనుసరిస్తున్న రాజకీయ కక్షసాధింపు చర్యలను నిరసిస్తూ ఆదివారం పెన్ పహాడ్ మండల కేంద్రంలో సూర్యాపేట శాసనసభ్యులు మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు ఉవ్వెత్తున నిరసన చేపట్టారు, మండల పార్టీ ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా రహదారిపై బైఠాయించిన నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో హోరెత్తించారు. అనంతరం రాస్తారోకోతో కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోవడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను దహనం చేయుటకు ప్రయత్నించగా సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని నిరసనకారులకు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించినారు. అరెస్ట్ అయిన వారిలో దొంగరి యుగందర్, పొదిలి నాగార్జున, కొండ జానకి రాములు, బొల్లక బొబ్బయ్య, బాదే ధర్మయ్య, దొంగరి లింగస్వామి ఉన్నారు.కార్యక్రమంలో పలువురు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర సాధకుడు కేసీఆర్‌ను రాజకీయంగా వేధించేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ కేసులతో ఇబ్బందులకు గురిచేస్తోందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఒగ్గు గోపి, భూక్య నరేందర్ ,ఎల్లావుల జగన్, భూక్య నరేందర్, వీరబోయిన రవి, ఊరుకొండ రాధాకృష్ణ, చిట్టి నారాయణరెడ్డి, వల్లంపట్ల లింగయ్య, కొండేటి సతీష్, మామిడి సతీష్ ,మాజీ సర్పంచ్ లక్ష్మణ్, మేకపోతుల సీతారాములు, శ్రావణ్ మండల పార్టీ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు ( పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం



**అడ్డగూడూర్,మేజర్ న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండల కేంద్రంలో ఆదివారం రోజున సిట్ కి వ్యతిరేకంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పట్టణశాఖ నాగులపెల్లి దేవగిరి, సర్పంచ్ పూజారి వనజసైదులు గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ యంపిటీసి పూలపెల్లి జనార్ధన్ రెడ్డి,పట్టణ ప్రధాన కార్యదర్శి గజ్జెల్లి రవి, పరమేష్ గూడెపు,బాలెంల బాబు మహాజన్,బిఆర్ఎస్ విధ్యార్థి యువజన నాయకులు పయ్యావుల రమేష్, ఉప సర్పంచ్ వరిగడ్డి లోకేష్, నాగులపల్లి బీరప్ప,గూడెపు పరమేష్,గూడెపు మహేష్, పయ్యావుల మత్స్యగిరి,బాలెంల బాబు రావు,పూలపెల్లి యాదిరెడ్డి, బండి సోమయ్య,సుతారపు వీరాస్వామి,ఎలిజాల సామేల్ పాల్గొన్నారు.

## విద్యుత్ అధికారుల ఆధ్వర్యంలో ప్రజా బాట



**చింతపల్లి, మేజర్ న్యూస్:** గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మదనపురం సర్పంచ్ జంగిటి. విజయలక్ష్మి శ్రీనివాస్ అన్నారు. మదనపురం గ్రామంలో విద్యుత్ అధికారుల ఆధ్వర్యంలో ప్రజా బాట కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ఏమైనా విద్యుత్ సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని గ్రామ ప్రజలకు చింతపల్లి మండల విద్యు త్ అధికారి మురలీకృష్ణ తెలిపారు. . గ్రామంలో ట్రాన్స్ఫార్మర్ల మర మ్మత్తులు చేశారు . ఈ కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్ బాలస్వామి, డి ఈ .బాలయ్య ,ఏ డిఈ.సాగర్ రెడ్డి, విద్యుత్ శాఖ సిబ్బంది, వార్డు నెంబర్లు , గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## కెసిఆర్ ను అంటే తెలంగాణ అవమానించినట్టే



సూర్యాపేట టౌన్, మేజర్ న్యూస్: తెలంగాణను సాధించిన చంద్రశేఖర రావు ను అవమానిస్తే తెలంగాణను అవమానించినట్టే అని బిఆర్ఎస్ జిల్లా నాయకులు గండూరి కృపాకర్ అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీమంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి పిలుపుమేరకు 100 బైకులతో నిరసన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ. కెసిఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేసి తెలంగాణ సాధించారని అన్నారు. అలాంటి వ్యక్తిపై సిట్ లో కేసులు పెట్టి మానసికంగా ఇబ్బంది పెట్టడం సరికాదని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని సీట్లు గెలుచుకొని కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డి ఒక హామీని కూడా అమలు చేయలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో కుక్కడపు బిక్షం, కొప్పు సందీప్, సంగిశెట్టి వెంకటేష్, ఎండి ఇస్మాయిల్, కళ్యాణ్, తండు వేణు, కార్తీక్, సాయి, నాగేందర్, నవీన్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.